





PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 293, పేజీలు - 08

శనివారం, ఏప్రిల్ 11, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







# గొంతు తడిచేదెలా.?



## హైదరాబాద్‌కు పొంచి ఉన్న తాగు నీటి సంక్షోభం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని నీటి జలాశయాలు దాదాపు ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. దీంతో హైదరాబాద్ కు నీటిఎద్దడి సమస్య తలెత్తుతుందన్న అలెర్ట్ ఇప్పటికే అందింది. వేసవి కాలంలో నీటి ఎద్దడి మామూలే. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఈ ఏడాది మార్చి నెల నుంచి ఉండటంతో నీటి సరఫరా జలమండలికి కష్టంగా మారింది. మార్చి మొదటి వారం నుంచే ట్యాంకర్లను బుక్ చేసుకుంటున్నారంటే పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందని చెప్పాలి. మరొకవైపు గతంలో రోజుకు గంట నుంచి రెండు గంటల పాటు వచ్చే నల్లా నీరు ఇప్పుడు అరగంట వచ్చిన తర్వాత సన్నటి ధార వస్తుండటం మంచినీటి ఎద్దడికి ఉదాహరణగా చూడాలి.

### ఐటీ కారిడార్‌లో తీవ్ర ఇబ్బందులు

హైదరాబాద్‌లోని వెస్ట్ జోన్ ప్రాంతాలైన కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి వంటి ఐటీ కారిడార్‌లలో నీటి కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లు, విల్లాలు పూర్తిగా బోర్లపైనే ఆధారపడతాయి. ఇప్పుడు 50 శాతానికి పైగా బోర్లు ఎండిపోవడంతో, ఐటీ ఉద్యోగులు నీటి కోసం ట్యాంకర్లను బుక్ చేసుకోవడానికి గంటల తరబడి యాప్‌లలో వేచి చూస్తున్నారు. అలాగే అమీర్‌పేట, నిజాంపేట, కుత్బుల్లాపూర్, ఉప్పల్ వంటి రద్దీ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

### ప్రైవేటు ట్యాంకర్ల దోపిడీ

జలమండలి ట్యాంకర్లు బుక్ చేసిన తర్వాత రావడానికి 2 నుండి 3 రోజుల సమయం పడుతుండటంతో, ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేటు నిర్వాహకులు ధరలను ఇష్టారాజ్యంగా పెంచేస్తున్నారు. సాధారణంగా రూ. 800 నుండి రూ. 1000 ఉండే ట్యాంకర్ ధర, ఇప్పుడు డిమాండ్‌ను బట్టి రూ. 1,500 నుండి రూ. 2,000 వరకు పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ ధరలపై అదనంగా రూ. 200 నుండి 300 వరకు వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

### నీటిని వృధా చేస్తే జరిమానా..

సాగునీటి సంగతి పక్కన పెడితే తాగు నీటికి కూడా ఈ ఏడాది ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. అందుకే నీటివృధాను అరికట్టాలని జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు

2లో..

## బెంగాల్‌లో బీజేపీ హామీల వర్షం

- మేనిఫెస్టోను ఉచితాలతో నింపేసిన బీజేపీ
- మహిళలు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు
- పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి రూ.15 వేలు



కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ్ బెంగాల్‌లో ఈసారి ఎలాగైనా అధికారం దక్కించుకోవాలనే కృతనిశ్చయంతో ఉన్న బీజేపీ ఏ అవకాశాన్ని వదులుకోరాదని భావిస్తోంది. ఇందులో భాగంగానే మహిళలు, రైతులు, యువతే లక్ష్యంగా ఆ పార్టీ మేనిఫెస్టోను ప్రకటించింది. ఉచితాలకు తాము వ్యతిరేకమని చెప్పుకునే కమలనాథులు బెంగాల్‌లో మాత్రం అందుకు భిన్నంగా హామీలను గుప్పించడం గమనార్హం. బీజేపీ కూడా ఉచిత పథకాలనే నమ్ముకున్నట్టు మేనిఫెస్టో హామీలను చూస్తే అర్థమవుతుంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం బీజేపీ 'సంకల్ప పత్రం' పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పశ్చిమ్ బెంగాల్‌లోని మొత్తం 294 స్థానాలకు ఏప్రిల్ 23, 29 రెండు దశల్లో పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే యూనిఫామ్ సివిల్ కోడ్ (యూసీసీ) అమలు, మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చింది. 'బంగారు బెంగాల్' నిర్మాణానికి ఈ మేనిఫెస్టోను రోడ్‌మ్యాప్‌గా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభివర్ణించారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)పై ఈ సందర్భంగా అమిత్ షా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 15 ఏళ్ల టీఎంసీ పాలన బెంగాలీలకు ఓ పీడకలను మిగిల్చిందని దుయ్యబట్టారు. ఇక, బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియలో 90 లక్షల ఓట్లను తొలగించడం గమనార్హం.
"బీజేపీ సంకల్ప పత్రం రైతులు, యువత, మహిళలకు మార్గనిర్దేశం చేస్తూ వారికి కొత్త దిశను చూపిస్తుంది. బెంగాల్ సంస్కృతి పట్ల గర్వపడే ప్రతి పౌరుడికి ఇది నూతన ఆశను అందిస్తుంది సోనార్ బంగ్లా సృష్టికి ఒక రోడ్‌మ్యాప్‌గా పనిచేస్తుంది" అని షా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంక్షేమ నమూనాని బెంగాల్‌కు బీజేపీ ప్రభుత్వం తీసుకువస్తుందని,

2లో..

## అన్నా.. దేవుడే నన్ను పంపిండు

**- కేసీఆర్ వద్ద జీవన్ రెడ్డి భావోద్వేగం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో మరో భారీ మలుపు చోటుచేసుకుంది. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా ఉండి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మాజీ మంత్రి, సీనియర్ నేత ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ అయ్యారు.

### - జీవన్ రెడ్డి భావోద్వేగం

కేసీఆర్‌ను కలిసిన సమయంలో జీవన్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణకు నష్టం జరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది అన్నా అందుకే దేవుడే నన్ను మీ దగ్గరికి పంపిండు అంటూ తన మనసులోని మాటను పంచుకున్నారు. చాలా ఏళ్ల విరామం తర్వాత మళ్లీ పాత మిత్రుడితో కలిసి ప్రయాణించే అవకాశం రావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో 2014లోనే కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చినప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది సాధ్యపడలేదని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

### - ఆత్మీయ ఆలింగనం.. విందు భేటీ

జీవన్ రెడ్డి రాకతో ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో సందడి నెలకొంది. తన పాత మిత్రుడిని కేసీఆర్ ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు. ఆయనను హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకుని, పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. అనంతరం ఇద్దరు నేతలు కాసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడుకున్నారు. జగిత్యాల రాజకీయాలతో పాటు రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. ఆ తర్వాత జీవన్ రెడ్డి బృందంతో కలిసి కేసీఆర్ భోజనం చేశారు.

### - కాంగ్రెస్‌కు భారీ దెబ్బ

నిజానికి గత కొన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరడం, పార్టీలో తనకు తగిన గౌరవం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా జగిత్యాలలోని జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న జీవన్ రెడ్డి వంటి మేధావి పార్టీలోకి రావడం బీఆర్ఎస్‌కు కొండంత అండని

2లో..

## హైదరాబాద్‌లో 75 శాతం రౌడీషీటర్లకు డ్రగ్స్ పాజిటివ్

**- పోలీస్ అధికారులు షాక్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రెగ్యూలర్ గా హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు తనిఖీలు జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా పోలీసులు ఒక భారీ ఆపరేషన్ చేపట్టారు. సిటీ వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు, వారిలో డ్రగ్స్ అలవాట్లు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీలు నగరంలోని నేరస్తులకు వణుకు పుట్టిస్తున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరం మొత్తం మీద సుమారు 1300 మంది రౌడీ షీటర్లను గుర్తించారు. వీరిలో ప్రాథమిక దశలో 250 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. డ్రగ్స్ పరీక్షలు జరిపిన 250 మందిలో ఏకంగా 190 మందికి

2లో..

## రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు..

# 9.62 లక్షల ఉద్యోగాలు

**- క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు**

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భారీ అడుగులు వేసింది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. సుమారు రూ.39,436 కోట్ల విలువైన పారిశ్రామిక పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. క్యాబినెట్ సమావేశం అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

2లో..



## లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు

- బంగారం బిస్కెట్లు, ఆయుధాలు అప్పగింత
- లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం, హెల్త్ కార్డులు
- అగ్రనేత గణపతి మృతిపై డీజీపీ కీలక ప్రకటన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు రాష్ట్ర పోలీసులు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు ఇప్పటికే దేవ్ జీ, రాజిరెడ్డి సహా పలువురు కీలక నేతలు లొంగిపోయారు. తాజాగా.. మరోసారి భారీ స్థాయిలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. 42 మంది మావోయిస్టులు



ఇవాళ ఆయుధాలతో సహా డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు సైతం ఉన్నారు. భారీగా ఆయుధాలు,

2లో..

## డీల్ కుదరకపోతే దాడులే

**- ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక**



న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలకు కొన్ని గంటల ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి బెదిరింపులకు దిగారు. ఒప్పందం కుదరకపోతే మరిన్ని దాడులు

2లో..

## ప్రతి జిల్లాలో కీమోథెరపీ సెంటర్

**- మంత్రి దామోదర రాజనర్సింహ్మ సంచలన ప్రకటన**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో వైద్యారోగ్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్యం ప్రాణవాయువు వంటిదని ఆపద కాలంలో హైదరాబాద్‌కు పరుగులు తీసే అవసరం లేకుండా జిల్లా కేంద్రాల్లోనే అత్యాధునిక చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.

2లో..

## పీఎన్జీ కనెక్షన్లు వేగవంతం చేయండి

**- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అంతర్జాతీయంగా యుద్ధాల కారణంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో తలెత్తుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో పనిచేయాలని అధికారులను, ఆయిల్ కంపెనీల ప్రతినిధులను ఆయన ఆదేశించారు. ప్రత్యామ్నాయంగా పీఎన్జీ వినియోగాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. వచ్చే 6 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల కొత్త పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశిత లక్ష్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ చేరుకోవాలని తేల్చిచెప్పారు. ఈ సమీక్షలో భాగంగా 'దీపం' పథకం లబ్ధిదారులను పీఎన్జీ వైపు ప్రోత్సహించడంపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. దీపం లబ్ధిదారులు పీఎన్జీ కనెక్షన్‌కు మారితే, వారికి పథకం కింద అందే రాయితీ సొమ్మును యథావిధిగా వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. ఈ విషయంపై లబ్ధిదారులకు

2లో..

## బృందావనంలో మృత్యు ఘోష

**- యమునానదిలో పడవ బోల్తా**

**- పది మంది మృతి - పలువురు గల్లంతు!**



మధుర (ప్రశ్న న్యూస్) ఉత్తరప్రదేశ్‌లోని మధుర జిల్లాలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. బృందావన్‌లోని కేశీఘాట్ వద్ద యమునా నదిలో యాత్రికులతో వెళుతున్న పడవ బోల్తా పడటంతో 10 మంది మృతి చెందారు. మరో 14 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయి. గల్లంతైన

2లో..

# యూపీఐకి పదేళ్లు

**- లావాదేవీల్లో 12,000 రెట్ల అసాధారణ వృద్ధి**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఏప్రిల్ 11తో పదేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ దశాబ్ద కాలంలో లావాదేవీల పరిమాణంలో 12,000 రెట్లు, విలువ పరంగా 4,000 రెట్లకు పైగా అసాధారణ వృద్ధిని నమోదు చేసి సరికొత్త చరిత్ర సృష్టించింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1.78 కోట్ల లావాదేవీలతో (విలువ రూ. 6,952 కోట్లు)

2లో..

# బెంగాల్‌లో బీజేపీ హామీల వర్షం

కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ పూర్తి జవాబుదారీతనంతో అమలు జరిగేలా చూస్తుందని ఆయన అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభనను బలోపేతం చేసేలా వారికి నెలకు రూ.3,000 ఆర్థిక సాయం, పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అలాగే, మహిళలకు ఆర్థిక సాధికారికత కల్పించేందుకు 75 లక్షల 'లక్‌పతి దీదీల'ను సృష్టించాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి మండలంలో కనీసం ఒక మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒక సహాయ కేంద్రం కూడా ఉంటుందని షా చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యూసీసీ అమలు చేసి తీరుతామని, బెంగాల్‌లోని ప్రతి పౌరుడికి ఒకే చట్టం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, ప్రభుత్వం ఏర్పడిన 45 రోజుల్లోనే ఏడో పే కమిషన్ అమలుచేస్తామని హామీ ఇచ్చారు. ఇక, యువతకు కూడా నిరుద్యోగ భృతి ప్రకటించారు.

ఇటీవలే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారికి నెలకు రూ. 3,000 భృతి ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి ఒకేసారి రూ. 15,000 ఆర్థిక సహాయం కూడా అందించనున్నట్లు షా చెప్పారు. రైతుల విషయానికొస్తే పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద అదనంగా రూ. 3,000 ఇస్తామని, దీంతో మొత్తం సహాయం ఏడాదికి రూ. 9,000కు చేరుతుందని బీజేపీ హామీ ఇచ్చింది. రైతులు తమ పంటను తక్కువ ధరలకు అమ్ముకోవలసిన పరిస్థితి రాకుండా ఉండేందుకు, బీజేపీ ప్రభుత్వం వరికి క్వింటాల్‌కు రూ. 3,100 చొప్పున 100 శాతం కొనుగోలు చేస్తుందని షా ప్రకటించారు. వరి, బంగాళాదుంప, మామిడి పండించే రైతులకు సరైన విలువ లభించేలా ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# అన్నా.. దేవుడే నన్ను పంపిండు

ఆ పార్టీ వర్గాలుచెబుతున్నాయి.

**- తెలంగాణ పునర్నిర్మాణం కోసమే..**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కనుమరుగవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతోందని జీవన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం సుస్థిరంగా ఉండాలన్నా, రైతులు సంతోషంగా ఉండాలన్నా మళ్లీ కేసీఆర్ నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లాలో తనకంటూ ప్రత్యేక అనుచరగణం ఉన్న జీవన్ రెడ్డి చేరికతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ మరింత పటిష్టం కానుంది. రాబోయే రోజుల్లో ఆయనకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో 75 శాతం రౌడీషీటర్లకు డ్రగ్స్ పాజిటివ్

డ్రగ్స్ పాజిటివ్‌గా తేలడం కలకలం రేపుతోంది. అంటే దాదాపు 75 శాతం మంది రౌడీ షీటర్లు మత్తు పదార్థాలకు బానిసలయ్యారని స్పష్టమైంది.వీరిలో అత్యధిక శాతం మంది గంజాయికి అలవాటు పడినట్లు పోలీసులు గుర్తించారు. రౌడీ షీటర్లు మత్తులో ఉండి తీవ్రమైన నేరాలకు పాల్పడే అవకాశం ఉండటంతో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. వీరికి గంజాయి ఎక్కడి నుండి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన నెట్‌వర్క్ ఏమిటి? వీరు డ్రగ్స్, గంజాయి ఎక్కడెక్కడ విక్రయిస్తున్నారు అనే కోణంలో పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు.ఈ స్పెషల్ డ్రైవ్ టాస్క్ ఫోర్స్, హెచ్-న్యూ విభాగాల సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించినట్టుగా నగర పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, రీహాబిలిటేషన్ చర్యలను ప్రోత్సహించడంతో పాటు, చట్టాలను కఠినంగా అమలు చేయడంలో తమ నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించామని హైదరాబాద్ నగర పోలీసులు తెలిపారు. ఇదిలాఉంటే, రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ఆదేశించారు.

# లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు

మందుగుండు సామగ్రి, 800 గ్రాముల బంగారు బిస్కెట్లతో పాటు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించి లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారేనని డీజీపీ తెలిపారు.గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మావోయిస్టులకు ఆరోగ్య కార్డులు అందజేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వాళ్లు మావోయిస్టు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారని ఇప్పుడు ఇద్దరు మాత్రమే మిగిలారన్నారు స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారని ఇప్పుడు ఇద్దరే ఉన్నారన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని డీజీపీ పిలుపునిచ్చారు.

తెలంగాణలో పీఎల్‌జీఏ ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందని డీజీపీ స్పష్టం చేశారు. అడవుల్లో గడిపిన జీవితం కంటే, జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాతే వారి జీవితాలు బాగున్నాయని చెప్పారు. మావోయిస్టు కీలక నేత గణపతి మృతి చెందారన్న వార్తలపై డీజీపీ స్పందించారు. గణపతి ఇంకా బతికే ఉన్నారని అయితే ఆయన ప్రస్తుతం అడవుల్లో లేరని చెప్పారు. అనారోగ్య సమస్యల రీత్యా ఎప్పుడో అడవినీ వీడినట్లు తమకు సమాచారం ఉందన్నారు. మావోయిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేయాలన్న డిమాండ్‌ను డీజీపీ తోసిపుచ్చారు. పార్టీపై నిషేధం ఎత్తివేయాలనడం సరికాదన్నారు. ప్రజల కోసం పోరాడటానికి, ప్రజల్లో ఉండి పని చేయడానికి ఏ రాజకీయ పార్టీతోనో లేదా సాయుధ సంస్థలతోనో సంబంధం ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా సేవ చేయవచ్చునని చెప్పారు.తెలంగాణలో ఎన్ఐఏ సోదాలు, నోటీసులపై స్పందిస్తూ ఎన్ఐఏ నోటీసులతో తెలంగాణ పోలీసులకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఒక కేసు దర్యాప్తులో భాగంగా వారు ఎవరిని విచారించాలనుకుంటున్నారో వారికి మాత్రమే నోటీసులు ఇస్తున్నారని చెప్పారు. అది వారి పరిధిలోని అంశమని తమకు వివరాలు తెలియవని అన్నారు. కొంతమంది మావోయిస్టులు లొంగిపోయిన తర్వాత బయటకు వెళ్లి తాము అరెస్ట్ అయ్యామని చెప్పుకోవడంపై డీజీపీ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణను మావోయిస్టు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో పోలీసుల వ్యూహాలు ఫలించాయని చెప్పారు. ఇకపై శాంతిభద్రతల పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

# డీల్ కుదరకపోతే దాడులే

చేస్తామని ఆయన హెచ్చరించారు. న్యూయార్క్ పోస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ చర్చలు విఫలమైతే అమెరికా ఆయుధాలను చాలా సమర్థవంతంగా ఉపయోగిస్తుందని హెచ్చరించారు. "మేము పునఃప్రారంభిస్తున్నాం, నౌకలలో అత్యుత్తమమైన మందుగుండు సామగ్రిని, ఇప్పటివరకు తయారు చేసిన అత్యుత్తమ ఆయుధాలను నింపుతున్నాం గతంలో మేము ఉపయోగించిన వాటి కంటే కూడా మెరుగైనవి. వాటితోనే మేము వాటిని పేల్చివేశాం ఒకవేళ మన మధ్య ఒప్పందం కుదరకపోతే, మేము వాటిని ఉపయోగిస్తాం" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ఇక, అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్‌లు పాల్గొంటున్నారు. కానీ, ఇరాన్ తరఫున ఎవరు చర్చల్లో పాల్గొంటారనేది ఇంకా స్పష్టత లేకపోవడం గమనార్హం.ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లో జరుగుతున్న ఈ చర్చలపై అనిశ్చితి నెలకొంది. ఇరాన్ నుంచి మధ్యవర్తుల రాకపై ఇంకా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని సరిగ్గా అమలు చేయడంలో విఫలమయ్యారని ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు ఆరోపించుకుంటున్నాయి.

ఒప్పందం ప్రకారం తిరిగి తెరవాల్సిన హర్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్ వ్యవహరించిన తీరుపై డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులపై టెహ్రాన్ తీవ్రంగా స్పందిస్తూ అది కూడా ఒప్పందం పరిధిలోకి వస్తుందని నొక్కి చెబుతోంది. "యుద్ధాన్ని ముగించడానికి చర్చలు జరపడం అనేది అన్ని రంగాలలో, ముఖ్యంగా లెబనాన్‌లో అమెరికా తన కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉండటంపై ఆధారపడి ఉంటుంది" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ అన్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు మరోసారి బెదిరింపులకు దిగడం పీటముడి మరింత బిగుసుకునే అవకాశం ఉంది. ఇక, ఇరాన్ యుద్ధం ముగింపునకు ప్రతిపాదించిన 10 అంశాలపై కూడా అమెరికా విభేధిస్తోంది.ఇదే సమయంలో పాకిస్థాన్, ఇజ్రాయెల్ మధ్య మాటల యుద్ధం మరింత సందిగ్ధతకు దారితీసింది. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ సోషల్ మీడియాలో ఇజ్రాయెల్‌పై పెట్టిన పోస్ట్ ఇరు దేశాల మధ్య చిచ్చు రేపింది. ఇజ్రాయెల్‌ను ఆయన కేన్సర్‌తో పోల్చుతూ దానిని నిర్మూలించాలని సంచలనానికి తెరతీశారు. దీంతో ఇజ్రాయెల్ ప్రధాని, విదేశాంగ మంత్రి తీవ్రంగా స్పందించారు. అయితే, పాక్ రక్షణ మంత్రి తన పోస్ట్‌ను డిలీట్ చేయడంతో వివాదం కొంత సద్దుమణిగింది.

## రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు..

# 9.62 లక్షల ఉద్యోగాలు

**- విశాఖపై ప్రత్యేక దృష్టి.. ఐటీ, డేటా సెంటర్ల హబ్**

రాష్ట్ర క్యాబినెట్ విశాఖపట్నంను ఐటీ, డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు పలు కీలక ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో అదానీ ఇన్‌ఫ్రా, రైడెన్ ఇన్ఫోటెక్ (గూగుల్ అనుబంధ సంస్థ) ఏర్పాటు చేయనున్న ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టుకు సంబంధించి భూమిని 'సేల్ అగ్రిమెంట్' బదులుగా 'సేల్ డీడ్' కింద రిజిస్టర్ చేసేందుకు ఆమోదం తెలిపింది. అలాగే, విశాఖలో ఐటీ పార్క్ ఏర్పాటుకు క్రెడెన్స్ రియాలిటీ సంస్థకు అనుమతినిచ్చింది. దీని ద్వారా రూ.386.88 కోట్ల పెట్టుబడి, 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు 2 ఎకరాల భూమి కేటాయింపుతో రూ.425 కోట్ల పెట్టుబడి, 2,500 ఉద్యోగాలకు; సిటెక్ డేటా లిమిటెడ్‌కు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కోసం 40 సెంట్ల భూమి కేటాయింపుతో రూ.1,800 కోట్ల పెట్టుబడికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

**- ఎలక్ట్రానిక్స్, లిథియం బ్యాటరీల తయారీకి ఊతం**

ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక పరికరాల తయారీ రంగంలో రాష్ట్రానికి పెద్దపీట వేస్తూ క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. పీజీ టెక్నో ప్లాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీల తయారీ యూనిట్‌ను విస్తరించనుంది. రూ.1,305 కోట్ల పెట్టుబడితో రానున్న ఈ ప్రాజెక్టు ద్వారా 2,910 మందికి ఉపాధి లభించనుంది. మరోవైపు, చిత్తూరు జిల్లా కుప్పంలో ఎలక్ట్రిక్ వాహనాలకు అత్యంత కీలకమైన లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన ముడి పదార్థాల ప్రాజెక్టును ఎన్‌పీఎస్‌పీఎల్ స్పెషాలిటీ కెమికల్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 105 ఎకరాల భూమి కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.2,550 కోట్ల పెట్టుబడి, 4,000 ఉద్యోగాలు రానున్నాయి.

**- సెమీకండక్టర్లు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు**

ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంటున్న సెమీకండక్టర్ల తయారీ రంగంలో ఏపీ కీలక ముందడుగు వేసింది. శ్రీ సత్యసాయి జిల్లాలో ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ (ఓఎస్ఏటీ) ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను స్థాపించనుంది. ఇందుకోసం 60 ఎకరాల భూమి కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పెట్టుబడి విలువ రూ.10,239.78 కోట్లు కావడం విశేషం. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్, సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన అనేక ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.

**- స్టీల్, భారీ పరిశ్రమలకు ప్రోత్సాహం**

రాష్ట్రంలో ఉక్కు, భారీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించింది. విశాఖపట్నంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ తన ఐరన్ ఓర్ పెల్లెట్ ప్లాంట్ సామర్థ్యాన్ని 7 మిలియన్ టన్నుల నుంచి 11 మిలియన్ టన్నులకు విస్తరించనుంది. ఈ రూ.1,400 కోట్ల ప్రాజెక్టు ద్వారా 760 మందికి ఉపాధి లభించనుంది. నెల్లూరు జిల్లాలో శామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ రూ.3,678 కోట్ల పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 3,200 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

**- దేశంలోనే తొలిసారి.. అమరావతిలో క్వాంటం వ్యాలీ**

భవిష్యత్ సాంకేతికత అయిన క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటులో భాగంగా సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ హబ్, హై పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ సౌకర్యానికి ఆమోదం తెలిపింది. క్వాంటం ఏఐ గ్లోబల్, పీక్యూ స్టేషన్ వంటి సంస్థలు కూడా తమ ప్రాజెక్టులను ఇక్కడ ఏర్పాటు చేయనున్నాయి. దేశంలో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించినా, ఏ రాష్ట్రం ముందుకు రాని తరుణంలో చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ముందడుగు వేస్తోందని మంత్రి పార్థసారథి తెలిపారు.

**- విద్యా, పరిపాలన రంగాల్లో కీలక సంస్కరణలు**

పరిశ్రమలతో పాటు విద్య, పరిపాలన రంగాల్లోనూ క్యాబినెట్ కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు నిబంధనలను సరళతరం చేస్తూ 'ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యూనివర్సిటీస్ యాక్ట్-2016'కు సవరణలు చేసింది. దీని ప్రకారం యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన భూమిని 50 ఎకరాల నుంచి పట్టణ ప్రాంతాల్లో 10, ఇతర ప్రాంతాల్లో 15 ఎకరాలకు తగ్గించారు. ఎండోమెంట్ ఫండ్‌ను రూ.15 కోట్ల నుంచి రూ.5 కోట్లకు తగ్గించారు. అలాగే, ఉద్యోగ నియామకాలకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు-1975 స్థానంలో 'ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్-2025'ను అమలు చేసేందుకు ఆమోదం తెలిపారు. దీని ప్రకారం రాష్ట్రాన్ని 4 జోన్ల నుంచి 6 జోన్లుగా, 2 మల్టీ జోన్లుగా పునర్వ్యవస్థీకరించారు.

**- పర్యాటకం, ఇరిగేషన్, ఇతర కీలక ఆమోదాలు**

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాల పరిరక్షణకు పీపీపీ పద్ధతిలో 'అడాప్ట్ ఏ మాన్యుమెంట్' పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అకాడమీ నిర్మాణ గడువును 2028 జూన్ వరకు పొడిగించింది. విజయవాడలో నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ స్థలాన్ని ఆధునిక పుష్పాల మార్కెట్‌గా మార్చేందుకు, పలు ఇరిగేషన్ ప్రాజెక్టుల సవరించిన అంచనాలకు, భారత్ డైనమిక్స్ వంటి సంస్థలకు భూ కేటాయింపుల్లో ఎదురైన సమస్యల పరిష్కారానికి కూడా మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. అదే సమయంలో, 2017లో కేటాయించిన భూమిలో పరిశ్రమ పెట్టని వీరవాహన ఉద్యోగ్ ప్రైవేట్ లిమిటెడ్ కేటాయింపులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# ప్రతి జిల్లాలో కీమోథెరపీ సెంటర్

నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆవరణలో రూ. 23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను, అలాగే తెలకపల్లిలో రూ. 1.59 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినా, గుండెపోటు వచ్చినా, విష జ్వరాలు ప్రబలినా గంటల తరబడి ప్రయాణం చేసి హైదరాబాద్‌కు వెళ్లాల్సిన ఇబ్బందులకు ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. జిల్లా ఆసుపత్రిలోనే 90 శాతం వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి జిల్లాలో క్యాన్సర్ రోగుల కోసం కీమోథెరపీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ ఆసుపత్రి అభివృద్ధి కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో రూ. 2.65 కోట్లు కేటాయించామని అవసరమైన పరికరాలను నేరుగా కొనుగోలు చేసే అధికారం కలెక్టర్‌కు ఇచ్చామని తెలిపారు.

కేవలం రోగులకే కాకుండా రేపటి వైద్యులను తీర్చిదిద్దే మెడికల్ కళాశాల విద్యార్థుల సౌకర్యాలపైనా మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని 35 మెడికల్ కాలేజీల్లో హాస్టల్ వసతులు, లైబ్రరీలు, ల్యాబొరేటరీలను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో స్టైపెండ్లు, క్లినికల్ ట్రైనింగ్, ఇతర వసతులపై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడినా ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని హామీ ఇచ్చారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిని 550 పడకల సామర్థ్యానికి పెంచి నాణ్యమైన సేవలు అందించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, ఇతర రోజువారీ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.

# పీఎన్జీ కనెక్షన్లు వేగవంతం చేయండి

పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, సంబంధిత ఉత్తర్వులను తక్షణమే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పీఎన్జీ వాడకం సురక్షితమని, చౌక అని ప్రజలకు వివరించాలన్నారు.

**- కేంద్రమంత్రికి ఫోన్**

ప్రస్తుతం గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఇబ్బందులను అధిగమించామని, త్వరలోనే పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. ఇదే సమయంలో శ్రీకాకుళం-కాకినాడ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ పనుల్లో జాప్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్రం నుంచి కొన్ని అనుమతులు రావాల్సి ఉందని అధికారులు చెప్పడంతో, సమీక్ష సమావేశం నుంచే కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి చంద్రబాబు ఫోన్ చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తయినందున, పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి, త్వరలోనే సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బృందావనంలో మృత్యు ఘోష

వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే, పంజాబ్‌కు చెందిన సుమారు 30 మంది యాత్రికులు శుక్రవారం మధ్యాహ్నం పడవలో యమునా నదిలో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో పడవ అదుపుతప్పి నదిపై ఉన్న ఫ్లోటింగ్ పాంటూన్ వంతెన (పైపా బ్రిడ్జి)ను ఢీకొట్టింది. దీంతో పడవ ఒక్కసారిగా నీటిలో మునిగిపోయింది. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 14 మందిని కాపాడి ఆసుపత్రికి తరలించగా, 10 మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన వారి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు యమునా నదిలో తీవ్రంగా గాలిస్తున్నాయి.

**- సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి**

బృందావనంలో జరిగిన ఈ పడవ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, బాధిత కుటుంబాలకు తక్షణమే తగిన పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు.

**- శోకసంద్రంలో బృందావనం**

పుణ్యక్షేత్రమైన బృందావనంలో భక్తుల మరణంతో విషాద ఛాయలు అలముకున్నాయి. యమునా నది తీరం భక్తుల ఆర్తనాదాలతో నిండిపోయింది. తమ వారు సురక్షితంగా తిరిగి రావాలని గల్లంతైన వారి బంధువులు నదీ తీరంలో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నదిలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు కొంత ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు.

# యూపీఐకి పదేళ్లు

మొదలైన యూపీఐ ప్రస్థానం.. 2025-26 నాటికి 21,898 కోట్ల లావాదేవీలకు (విలువ దాదాపు రూ. 285 లక్షల కోట్లు) చేరింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత డిజిటల్ చెల్లింపుల వినియోగం విపరీతంగా పెరగడంతో యూపీఐ వృద్ధి అమాంతం పెరిగింది. మర్చంట్ క్యూఆర్ కోడ్‌లు, పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్స్ సంఖ్య కూడా భారీగా పెరిగింది.

ఇటీవల మార్చి 2026లో యూపీఐ తన ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. ఆ నెలలో ఏకంగా 22.64 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. యూపీఐ ప్రారంభమైనప్పటి నుంచి ఒకే నెలలో ఇన్ని లావాదేవీలు జరగడం ఇదే తొలిసారి. గతేడాది మార్చితో పోలిస్తే ఇది 24 శాతం అధికం. ప్రస్తుతం ఒక నెలలో జరుగుతున్న యూపీఐ లావాదేవీల విలువ (సుమారు రూ. 28 లక్షల కోట్లు) దేశంలో చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీలో దాదాపు 70 శాతానికి సమానంగా ఉండటం గమనార్హం. ఇది నగదుకు ప్రత్యామ్నాయంగా డిజిటల్ చెల్లింపులు ఎంత బలంగా మారాయో స్పష్టం చేస్తోంది.

# గొంతు తడిచేదెలా.?

నగర ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గతంలో మే నెలలో కొంత నీటి ఎద్దడి ఉండేది. ఈసారి మార్చి నెల నుంచే ప్రారంభమయింది. నీరు వృధా చేసినా, తాగు నీటితో వాహనాలు శుభ్రంచేసినా జరిమానా విధిస్తామని జలమండలి అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు కూడా జలమండలి అధికారులతో సహకరించాల్సి ఉంది. మరొకవైపు భూగర్భ జలాలు ఎండిపోవడంతో నగరంలో అనేకచోట్ల బోర్లు ఎండిపోయాయి. చుక్క నీరు కూడా బోరు నుంచి రాకపోవడంతో ట్యాంకర్లకు వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**అన్ని ప్రాజెక్టులు డెడ్ స్టోరేజీకి దగ్గరగా..**

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో కేవలం 176.06 టీఎంసీలుమాత్రమే ఉన్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 43.75 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. దాదాపు డెడ్ స్టోరేజీకి ప్రాజెక్టులు చేరుకున్నాయి. శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో 28.83 టీఎంసీలు, నిజాం సాగర్ లో 9 టీఎంసీలు, జూరాలలో 9.66 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. కృష్ణా, గోదావరి నదుల్లో కూడా నీరు లేకపోవడంతో ఇక రానున్నకాలంలో హైదరాబాద్ కు తీవ్రమైన నీటి సంక్షోభం పొంచి ఉందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి. ఎగువ రాష్ట్రాల్లో వానలు పడితేనే ఏమైనా నీరు వచ్చి జలాశయాలకు చేరుతుంది. కానీ ఇప్పుడు ఆసమస్య లేదు. మరొకవైపు వచ్చే ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ చేసిన హెచ్చరికలు కూడా పరిస్థితి తీవ్రతకు మరింత అద్దంపడుతుంది. మొత్తం మీద చుక్కనీటిని వృధా చేయకుండా ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరుతున్నారు.

# వైశాఖీ వేడుకలకు రండి

**హైదరాబాద్** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ని 'వైశాఖీ' వేడుకలకు అమీర్పేట్ గురుద్వారా కమిటీ అహ్వానించింది. అమీర్పేట్ గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో వచ్చే వారం ఘనంగా నిర్వహించనున్న ఖల్సా సాజన దివస్ - వైశాఖీ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను గురుద్వారా ప్రతినిధులు అహ్వానించారు. వూడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను కేటీఆర్కు అందజేసారు.

# కాంగ్రెస్ నేతల భూకబ్జాపై బీఆర్ఎస్ పిర్యాదు

**హైదరాబాద్** రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్, వాణిదేవి,మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అంజయ్య , పట్నం నరేందర్ రెడ్డి చేరుకున్నారు. నాదర్గుల్ 373 ఎకరాల ప్రభుత్వ భూముల అన్యకాంతం విషయంపై అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి కి పిర్యాదు చేసారు. సర్వే నంబర్ 673 లో వున్న పోలాలను కాంగ్రెస్ పార్టీకి సంబంధిన మంత్రి బౌన్సర్లు గుండాలను అడ్డం పెట్టుకొని కబ్జాలు చేస్తున్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ పరంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలి.చుట్టూరా రేకులతో బార్కండ్లు నిర్మించి రైతులను ఇబ్బందుల కు గురిచేస్తున్నారని పిర్యాదు చేసారు. కోర్టులకు సంబంధించిన భూములలో రైతులకు సంబంధిన బోర్లను పగలకొట్టడం, వ్యవసాయం చేసుకొనే రైతులను కొట్టి బయటికి పంపడం కాంగ్రెస్ నాయకులు ఎలా చేస్తారు. ప్రభుత్వ భూములలో కాంగ్రెస్ నాయకులు అక్రమ షెడ్లు వేస్తుంటే అధికారుల చర్యలు ఉండవా...? స్థానిక ఆర్డీఓ కి పిర్యాదు చేస్తే కనీసం కట్టించుకోలేదు. కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కాపాడటానికి అధికారులు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేసారు.

# లక్ష్యాలను అధిగమించి పాలసీల సేకరణ...

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ ఎల్ఐసి సాటిలైట్ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం లక్ష్యాలను అధిగమించి బీమా పాలసీలను సేకరించిన అభివృద్ధి అధికారులు, అఐఎం, ఏజెంట్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాబ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కడప డివిజనల్ ఆఫీసు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి 7 పిల్లర్లలో 8% అదనంగా లక్ష్యాలను చేరుకోవడం జరిగిందని అలాగే చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ( అఐఎం) బడ్జెట్ కూడా 100 కి 110 శాతం పూర్తయింది అన్నారు. ఇందుకు గాను కృషిచేసిన ప్రతి ఒక్కరిని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు.

## నిర్ణీత గడువులో రైతులు పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలి

**తుగ్గలి:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ సంబంధించిన రైతులందరూ నిర్ణీత గడువు లోపల పంట అప్పులకు వడ్డీలు మాత్రమే చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తుగ్గలి శాఖ మేనేజర్ కే.జలజ కుమారి శుక్రవారం రోజున తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుగ్గలి రైతులు ఏప్రిల్ 15 నుండి 24 తేదీ, మామిళ్ళకుంట రైతులు ఏప్రిల్ 27 నుండి మే 2వ తేదీ,గిరిగెట్ల రైతులు మే 4 నుండి మే 11వ తేదీ,అమీనాబాద్ రైతులు మే 12 నుండి మే 15వ తేదీ, చెన్నంపల్లి రైతులు మే 16 నుండి మే 22 తేదీ,రామలింగయ్యపల్లి రైతులు మే 25 నుండి జూన్ 2వ తేదీ,కే.పీ గుడిసెలు రైతులు జూన్ 3 నుండి జూన్ 6వ తేదీ,డి.సీ కొండ రైతులు జూన్ 8 నుండి

జూన్ 11వ తేదీ,జి.జి రాళ్ల రైతులు జూన్ 12 నుండి జూన్ 18వ తేదీ,శభాష్ పురం రైతులు జూన్ 19 నుండి జూన్ 26 తేదీ,పీ.సీ కొండ రైతులు జూన్ 29 నుండి జూలై 2వ తేదీలలో వడ్డీలు చెల్లించి పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు.బ్యాంకు వారు ఇచ్చిన తేదీలలో మాత్రమే ఆ గ్రామాలకు సంబంధించిన పంట అప్పులు రెన్యువల్ చేయబడతాయని,నిర్ణీత గడువులో రాని రైతులు జులై నెలలో పంట అప్పులు రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

## లబ్ధిదారుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలం,బొల్లారం గ్రామానికి చెందిన లబ్ధిదారు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవసరంలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు వకుళభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆదిల్ పాషా, బొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుద్దాల కైలాసం తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ కాలువ పనులు
# వెంటనే పూర్తి చేయాలి

**- వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**- అతికం రాజశేఖర్ గౌడ్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలోని నారాయణపూర్ కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత కొంతకాలంగా ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కాలువ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటలకు నీటి సరఫరా లేక నష్టాలు చవిచూస్తున్న పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నారాయణపూర్ కుడి కాల్వ పనులు ఆగిపోయిన ప్రాంతాన్ని ఆయన తన బృందంతో కలిసి పరిశీలించారు. అక్కడి రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్య త్వరగా పరిష్కారమైతే తమకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు వెల్లడించినట్లు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కాలువ పనులను పునఃప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడలో 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు

**- 28 వార్డులు - 14 జట్లతో కేసీఆర్ కప్ కు రంగం సిద్ధం**

**- యువత విద్యతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలి - బీఆర్ఎస్ నేతలు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నిర్వహించనున్న 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లను నాయకులు పరిశీలించారు. రెండవ బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరిట ఈ టోర్నమెంట్‌ను నియోజకవర్గ ఇంచార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.యువతకు క్రీడల్లో మంచి అవకాశాలు కల్పించడంలో కేటీఆర్ కృషి చేస్తున్నారని, వేసవి సెలవుల నేపథ్యంలో నిర్వహించే ఈ పోటీలు యువత ప్రతిభను వెలికితీయడానికి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.50,000, ద్వితీయ బహుమతిగా రూ.25,000 నగదు ప్రోత్సాహకంతో పాటు షీల్డులు అందజేయనున్నట్లు తెలిపారు.పట్టణంలోని 28 వార్డుల నుంచి రెండు వార్డులకు ఒక జట్టు చొప్పున మొత్తం 14 జట్లను ఎంపిక చేసి డ్రా ద్వారా షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు పెద్ది రాజు పర్యవేక్షణలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్యాక్స్ మాజీ చైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు గూడూరు మధు, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, రేగుల రాజేశం, మామిండ్ల కనకయ్య, పబ్బ మహేశ్, మిర్యాల సంతోష్, జంగిటి సంజీవ్, మంతెన సందీప్, లింగం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనానికి భారీగా తరలి రావాలి

**మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం భరత మాత కూడలి వద్ద సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు పెద్ద ఎత్తున నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమం కు ప్రజలు భారీ సంఖ్య లో హాజరు కాగలరని మల్లాపూర్ మేజర్ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మరియు ఉప సర్పంచ్ సోమ రెడ్డి సంయుక్తం గా గ్రామస్థులను ఆహ్వానించారు. మహిళలు మంగళ హారతులతో కార్యక్రమం కు రావాలని కోరారు.భారీ సంఖ్య లో మల్లాపూర్ ప్రజలు హాజరయి ఈ హిందూ సమ్మేళనం విజయవంతం చేయగలరని కోరారు.సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి ఎర్ర భూమయ్య ఎగ్యారపు వెంకటేశ్వర్లు కాసారాపు భూమ రెడ్డి కల్లెం మహిపాల్ రెడ్డి నూతిపెల్లి రాజం వార్డు సభ్యులు ముష్కరి రమేష్ మాసీట్ల గంగ నర్సయ్య ముద్దం శ్రీధర్ సాంబారి శంకర్ గజ్జెటి నర్సయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల జీవితాల్లో వెలుగు నింపిన
# మహనీయుడు జ్యోతిబా పూలే

**(దుర్గం విజయ్ బాబు-ప్రశ్న న్యూస్ బ్యూరో)**



గొప్ప విద్యావేత్తగా ప్రసిద్ధిగాంచిన పూలే భారత దేశంలో మహిళలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన సంఘ సంస్కర్త కూడా. జ్యోతిబా పూలే ఈయనను మహాత్మా పూలే అని కూడా పిలుస్తారు.1827 ఏప్రిల్ 11న జన్మించిన ఈయన 1890 నవంబర్ 28న మరణించారు. నేడు పూలే జయంతి సందర్భంగా ప్రశ్న న్యూస్ ప్రత్యేక కథనం. బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా పూలే. ఈయన 1827 ఏప్రిల్ 11న ప్రస్తుత పశ్చిమ మహారాష్ట్రలో జన్మించారు. ఈయన పూర్తి పేరు జ్యోతిరావు గోవిందరావు పూలే. అణచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని అంకితం చేశారు. వారికి సాధికారత కల్పించడంలో ఎంతో కృషిచేసిన సామాజిక సంస్కర్త, విద్యావేత్త పూలే. ఆది నుంచీ కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూనే, మహిళ విద్య కోసం ఎనలేని కృషి చేశారు. స్త్రీలు సమానత్వం పొందాలంటే విద్య తప్పనిసరి అని విశ్వసించి. 1848లో పుణెలో బాలికల కోసం తొలిసారిగా పాఠశాలను స్థాపించారు. ఇలా దేశవ్యాప్తంగా మొత్తం 18 పాఠశాలలను ప్రారంభించారు పూలే దంపతులు. బాల్య వివాహాలకు ప్రతికూలంగా ఉంటూనే. వితంతు పునర్వివాహానికి మద్దతుగా నిలిచారు పూలే. పూలే. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు మద్దతుగా గులాంగిరి(1873), సామాజిక సంస్కరణ తత్వశాస్త్రాన్ని వివరించే.. సర్వజనిక్ సత్యధర్మ(1885), భారతీయ సమాజంలో స్త్రీ పురుషుల స్థితిగతులను పోలుస్తూ స్త్రీ పురుష తులనం(1890) వంటి ప్రముఖ రచనలు చేశారు. ఈయన రచనలు దేశంలోని మహిళలు, అణగారిన వర్గాల జీవితాలపై తీవ్రంగా ప్రభావం చూపాయి. సామాజిక న్యాయం, సమానత్వాన్ని విశ్వసించే వారందరికీ నాడు ఆయనో మార్గదర్శిగా నిలిచారు. దళితులకు, అణగారిన వర్గాలకు న్యాయం చేయడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారు జ్యోతిరావు పూలే. సంస్కరణల కోసం ఆయన చేసిన అవిశ్రాంత కృషికి 1888లో 'మహాత్మా' అనే బిరుదు వచ్చింది. అయితే అదే ఏడాది ఆయనకు స్ట్రోక్ రావడంతో పక్షవాతానికి గురయ్యారు. అనంతరం. 1890లో తన 63ఏళ్ల వయసులో మరణించారు.

### మహాత్మా అనే బిరుదు మన దేశంలో ఇద్దరికి మాత్రమే ఉంది

దేశమనే దేహానికి శూద్రులే ప్రాణం. వారే రక్తనాళాలు'– ఈ మాటలు అనేక సందర్భాలలో నాకు గుర్తుకు వస్తూ ఉంటాయి. ఈ మాటలు అన్నది ఎవరో కాదు. మహాత్మా జ్యోతిబా పూలే. ప్రజాస్వామ్యం పరిణతి చెంది.. పరిఢవిల్లుతున్న వర్తమాన సమాజంలో ఇలాంటి వ్యాఖ్యలను ఎవరూ పెద్దగా పట్టించుకోకపోవచ్చు. కుల వ్యవస్థ ప్రాతిపాదిక సమాజ గమనం ఉన్న సమయంలో.. అంటరానితనం కొన్ని కోట్ల మంది జీవితాల్లో అతి సామాన్యమైన విషయంగా ఉన్నప్పుడు, ఒక వ్యక్తి అణగారిన జీవితాల గురించి ఈ తరహా వ్యాఖ్యలు చేయటం.. దానివల్ల ఎదురయిన కష్టనష్టాలను ఓర్చుకొని ముందుకు సాగటం అంత సులభం కాదు. అందుకే ఈనాటికీ మనకు జ్యోతిబా పూలే ఆరాధ్యుడయ్యాడు. కొన్ని కోట్ల మంది గుండెల్లో నిలిచి ఉన్నాడు. 'మహాత్మా' అనే బిరుదు మన దేశంలో ఇద్దరికి మాత్రమే ఉంది. ఒకటి మనకు స్వాతంత్ర్యాన్ని తేవటంలో కీలక భూమిక పోషించిన గాంధీకి. రెండోది మన సమాజానికి పునాదిరాళ్లుగా నిలిచిన నిమ్న వర్గాల ఉన్నతి కోసం పాటుపడిన పూలేకి.

## నా బిడ్డను, మనమరాళ్లను దారుణంగా
# చంపినోన్ని కఠినంగా శిక్షించండి

**- భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందుతుడు అరెస్ట్**

**- 14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడి రిమాండ్**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**





సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) గర్భిణీ అని చూడకుండా మానసికంగా వేధించి, శారీరకంగా హింసించి భయభ్రాంతులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయింది బిడ్డ అనుకున్నా కానీ, నా బిడ్డ చనిపోయి నెల రోజులు కాకుండానే మరొకరిని పెళ్లి చేసుకొని వెళ్లడంతో అనుమానం వచ్చిన ఆ తల్లి నా బిడ్డ చనిపోయేంత పిరికిది కాదు నా బిడ్డను చంపారు అంటూ గుండె పగిలేలా వ్యక్తి వెక్కి ఏడుస్తూ, తన బిడ్డ, మనమరాళ్ల చావుకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయింది. 14 ఏళ్ల తర్వాత ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో నిందితున్ని సాంకేతికత ఆధారంగా గుర్తించి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు (27), తండ్రి బాల నర్సయ్య, 2007 సంవత్సరంలో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు.వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5 సంవత్సరాలు), నైపుణ్య (2 సంవత్సరాలు) ఉన్నారు. 2012 సంవత్సరంలో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భవతిగా ఉన్న సమయంలో, మళ్లీ అమ్మాయి పుడుతుందని అనుమానంతో భర్త ఆంజనేయులు, అలాగే అత్తమామలు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించాగా, అట్టి వేధింపులను భరించలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై 2012లో ఆంజనేయులుపై కేసు నమోదు చేయబడింది. అప్పటి నుండి ఆంజనేయులు పరారీలో ఉండగా దీంతో న్యాయస్థానం అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేయగా జిల్లా టాస్కోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

### పోలీసులకు ఎల్లవ్వ కృతజ్ఞతలు

భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తన కూతురు, మనవరాళ్లను హత్య చేసిన అంజనేయులును పట్టుకోవడంలో 14 సంవత్సరాల నుండి న్యాయం కోసం తిరుగుతున్నానని ఎస్పీ మహేష్ బి. గితేకి ఈ నెల 6 వ తేదీన పిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్పీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడు అంజనేయులను అరెస్ట్ చేయడం పట్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే దిశగా వేగంగా ముందడుగు పడింది. ఈ సందర్భంగా ఎల్లవ్వ మాట్లాడుతూ గర్భిణీ అని చూడకుండా మానసికంగా వేధించి, శారీరకంగా హింసించి భయభ్రాంతులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయింది బిడ్డ అనుకున్నా కానీ, నా బిడ్డ చనిపోయి నెల రోజులు కాకుండానే మరొకరిని పెళ్లి చేసుకొని వెళ్లడంతో అనుమానం కలిగిందని, నా బిడ్డ చనిపోయేంత పిరికిది కాదు నా బిడ్డను చంపారు అంటూ గుండె పగిలేలా వ్యక్తి వెక్కి ఏడుస్తూ, తన బిడ్డ, మనమరాళ్ల చావుకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని కన్నీళ్లతో వేడుకుంది. జిల్లా పోలీసుల తక్షణ స్పందనకు, నిందితుడిని త్వరగా పట్టుకోవడానికి కృషి చేసిన ప్రత్యేక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్, టాస్కోర్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## పిల్లలను మొబైల్ కు దూరంగా ఉంచాలి

**- వెల్లుల్ల సెక్టార్ సూపర్వైజర్ : షమీమ్ సుల్తాన**

**- పోషణ పక్వాడలో పిల్లల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం**



మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) మెట్‌పల్లి పట్టణం 11వ వార్డు, వెంకట్రావుపేట అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్లుల్ల సెక్టార్ సూపర్వైజర్ షమీమ్ సుల్తాన హాజరై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్క్రీన్ వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నపిల్లలను మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంచడం చాలా ముఖ్యమని తెలిపారు. పిల్లలకు ఆహారం పెట్టేటప్పుడు మొబైల్ చూపించడం తప్పని, దాని బదులు రామాయణం, మహాభారతం వంటి పౌరాణిక కథలు చెబుతూ అలవాటు చేయాలని సూచించారు.బాల్యం నుంచే మంచి అలవాట్లు అలవరచడం ద్వారా పిల్లల శారీరక, మానసిక వికాసం మెరుగవుతుందని పేర్కొన్నారు. అలాగే నానమ్మలు, అమ్మమ్మలతో కలిసి పోషణకు సంబంధించిన కథలు చెప్పించడం ద్వారా పిల్లల్లో మంచి ఆహారపు అలవాట్లు పెంపొందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్ర నిర్వాహకురాలు కోల పావని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణం పై చైతన్యం పెంచేలా
## మొక్క నాటిన విద్యార్థిని ఆధ్యకరణ్

**- హరిత సేన కార్యక్రమంతో ఘనంగా పుట్టినరోజు వేడుకలు**





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, స్థంబంపల్లి గ్రామంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటడం జరిగింది. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా, స్థంబంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అక్కెనపల్లి జ్యోతి – కర్ణాకర్ దంపతుల కుమార్తె అధ్యకరణ్ తన పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వారి ఇంటి ఆవరణలో స్నేహితులతో కలిసి శుక్రవారం మొక్క నాటింది.ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. చిన్నారి పుట్టినరోజును హరిత కార్యక్రమంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, బోయిని రాజు, తొంటి మధుకర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యుడు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ అభివృద్ధికి ఎన్నికలే మార్గం: మడిపోజు హరీష్

- రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు తప్పనిసరి
- రాజకీయాలకు అతీతంగా అభ్యర్థులు ఉండాలి
- కాలనీలో బస్ షెల్టర్ వినియోగంపై దృష్టి
- రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ అవసరం
- ఇంటి నెంబర్ల లేమితో గుర్తింపు సమస్యలు
- నివాసితుల పూర్తి వివరాల సేకరణపై సూచన
- అసోసియేషన్ చొరవతో సమస్యల పరిష్కారం
- గ్రేటర్ మల్కాజ్గిరి ఎన్నికల్లో ప్రాతినిధ్యం లక్ష్యం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మడిపోజు హరీష్ డిమాండ్ చేశారు. బైలా ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్నేళ్లుగా అవి నిర్వహించకుండా ఆలస్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అసోసియేషన్ ఎన్నికల్లో రాజకీయాలకు అతీతంగా ఉన్న వ్యక్తులు మాత్రమే పోటీ చేయాలని, అప్పుడు మాత్రమే కాలనీ అభివృద్ధి సాధ్యమవుతుందని హరీష్ స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అందరూ కలిసికట్టుగా సహకరించాలని పిలుపునిచ్చారు.కాలనీలో మౌలిక సదుపాయాలపై కూడా ఆయన దృష్టి సారించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు దేవేందర్ గౌడ్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ ప్రజలకు సక్రమంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రాత్రివేళ దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ గస్తీ ఏర్పాటు చేయించేందుకు అసోసియేషన్ తరపున పోలీస్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేయాలని కోరారు.ఇంటి నెంబర్ల లేమి వల్ల గుర్తింపు సమస్యలు తలెత్తుతున్నాయని, కాలనీలో నివసిస్తున్న సొంత ఇళ్ల యజమానుల వివరాలను సేకరించి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని హరీష్ పేర్కొన్నారు. వెంకట్ రెడ్డి నగర్ను డివిజన్గా ఏర్పాటు చేయడం శుభపరిణామమని, రానున్న గ్రేటర్ మల్కాజి గిరి ఎన్నికల్లో ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం దక్కాలని ఆకాంక్షించారు.

# ఎన్నికల్లో జిల్లా వారీ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి: కీర్తి సంతోష్ రాజ్

- సంఘంలో ఐక్యతే ప్రధాన బలం
- బైలాలో ఉన్న విధివిధానాలను తప్పకుండా పాటించాలి
- నా వాడు-నీ వాడు అనే భేద భావాలు సంఘాన్ని బలహీనపరుస్తాయి
- ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉంది
- ఓపిక, సహనం లేని నాయకత్వం ఉంటే యువతకు బాధ్యతలు ఇవ్వాలి
- రాజకీయాలను పక్కనబెట్టి సంఘ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- ఎన్నికల్లో జిల్లా వారీ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సంఘంలో ఐక్యత, పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలు పాటించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని సీనియర్ జర్నలిస్ట్, సీనియర్ నాయకుడు కీర్తి సంతోష్ రాజ్ అన్నారు. బైలాలో పేర్కొన్న విధివిధానాలను కచ్చితంగా అనుసరించాల్సిన అవసరం ఉందని, కొందరి వ్యక్తిగత అభిప్రాయాల ప్రభావంతో సంఘాన్ని బలహీనపరచకూడదని సూచించారు. సభ్యులను నా వాడు-నీ వాడు అనే భేదాలతో చూడడం సంఘానికి హానికరమని ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి సభ్యుడికి ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పే బాధ్యత నాయకత్వంపై ఉంటుందని స్పష్టం చేశారు. సమస్యలు తీసుకొచ్చిన సభ్యులను ప్రోత్సహించి, వాటికి పరిష్కారం చూపడమే నాయకుల అసలు బాధ్యత అని తెలిపారు. పెద్దలు ఓపిక, సహనం కోల్పోతే యువతకు బాధ్యతలు అప్పగించాలని, లేదంటే నాయకత్వంపై గౌరవం తగ్గే ప్రమాదం ఉందని కీర్తి సంతోష్ రాజ్ పేర్కొన్నారు. సంఘంలో చిన్న చిన్న పొరపాట్లను సహనంతో సరిదిద్దుకునే సంస్కృతి పెంపొందించుకోవాలని సూచించారు.రాజకీయాలను పక్కనబెట్టి సంఘ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వివిధ జిల్లాల్లో జరిగే ఎన్నికల్లో ఆయా ప్రాంతాలకు చెందిన నాయకత్వాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత అధిష్టానంపై ఉందన్నారు. సంఘ సభ్యులు ఎన్నికల్లో పాల్గొనేటప్పుడు పెద్దలు పూర్తి సహకారం అందించాలని కోరారు. భవిష్యత్ తరాలకు సంఘ పెద్దలు మార్గదర్శకులుగా నిలవాలని, ప్రతి సభ్యుడు అభివృద్ధిలో భాగస్వామి కావాలని కీర్తి సంతోష్ రాజ్ ఆకాంక్షించారు.

# వసంత సుగంధాలలో విరాజిల్లే శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు

**ఏప్రిల్ 30 నుండి మే 02 వరకు తిరుచానూరులో వైభవంగా నిర్వహణ**

**- ఏప్రిల్ 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**



తిరుచానూరు(ప్రశ్న న్యూస్) శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక వసంతోత్సవాలు ఏప్రిల్ 30 నుండి మే 02వ తేదీ వరకు భక్తి, వైభవాలతో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు ముందు ఏప్రిల్ 29న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ కార్యక్రమం జరగనుంది. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవ సేవలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందవచ్చు.ఉత్సవాల్లో భాగంగా మే 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించబడుతుంది. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులకు దర్శనమిస్తూ కటాక్షిస్తారు.

## ఏప్రిల్ 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

వసంతోత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్ 28వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం విశేషంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమం చేపడతారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి మొదలైనవన్నీ పవిత్రజలంతో శుద్ధి చేయబడతాయి. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు.ఈ ఉత్సవాల నిర్వహణ కారణంగా ఏప్రిల్ 28 మరియు ఏప్రిల్ 30 నుండి మే 02వ తేదీ వరకు కళ్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది.

# "తిక మక లెక్క" దొరకదు పక్కా" అధికారుల సోదాలు

- బోయిన్ పల్లి మార్కెట్లో ట్రేడర్స్ పై గురి తప్పదా.ఇక తనిఖీల్లో తడిసి ముద్దయ్యేదెవరు
- రికార్డులు,నిరంతరం వ్యాపారం పై నిఘా,ఏ మాత్రం డౌట్ ఉన్న డేట్ క్లోజ్
- మునపేట్ లైన్ లో నల్ల కుబేరుల వెలికి తీత,వడపోతతో అసలు తెర పై కి
- అక్రమార్కులు లీస్ట్ తో అధికారులు రంగంలోకి,"రాను రాను అంటూ రాములోరి గుడి కొస్తున్న రావణాసురులు
- ఆ గుంపులో గోవిందుడు కోసం వేట,త్వరలో ఆట ముగింపు:మార్కెట్ సెక్రటరీ







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో మొదలైన అసలు సిసలైన ఆట.గత కొన్నేళ్లుగా బోయిన్ పల్లి మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు ఎన్నో అడ్డదారిలో వ్యాపార లావాదేవీలు నిర్వహించేవారు.అది గతంనూతనంగా బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ గా బాధ్యతలు చేపట్టిన ఈ.వేంకటేశం రూటే సపరేట్.గత ఐదేళ్లుగా మార్కెట్లో విచ్చలవిడిగా రాజ్యం మేలుతూ మార్కెట్ పరువూ ప్రతిష్ఠలకు భంగం కల్పిస్తున్న వ్యక్తులపై ఫోకస్ చేయాలని "వ్యవసాయ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ నుంచి గత కొన్ని రోజుల క్రితం బోయిన్ పల్లి మార్కెట్ అధికారులకు ఆదేశాలు రావడంతో గ్రౌండ్లో కి దిగిన అధికారులు,సిబ్బంది.చేసేదే తప్పు ఆ పై పలువురికి ఫిర్యాదులు.ఇక ఉపేక్షించేది లేదని మార్కెట్ కి సంబంధం లేని వ్యక్తులు,మార్కెటింగ్ డిపార్ట్మెంట్ జారీ చేసిన పత్రాలు లేకుండా బోయిన్ పల్లి మార్కెట్లో దందా చేసే వారి కోసం వేట మొదలు పెట్టిన మార్కెట్ అధికారులు.

## మునపేట్ లైన్ లో మాస్ మహారాజుల పై నాజర్..

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో పరిమితికి మించి కమీషన్ ఏజెంట్లు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు.మార్కెట్ అధికారులు గణాంకాలు ప్రకారం"174"లైసెన్స్ దారులు మాత్రమే.కానీ బోయిన్ పల్లి మార్కెట్లో మాత్రం మూడు వందలు దాటిన ట్రెడర్స్ దందా చేస్తూ మార్కెట్ అధికారులకు తల నొప్పిగా మారారు.మరీ ముఖ్యంగా మునపేట్ లైన్ లో
మాత్రం నేరాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని గమనించిన అధికారులు, కలుపు మొక్కలు పై నాజర్ వేస్తూ,వీలైతే పోలీస్ కేసులు నమోదు చేయడానికి సైతం వెనుకాడడం లేదని విశ్వసనీయ సమాచారం.మరో విషయం ఏమిటంటే ఈమధ్య రాజకీయ నాయకులు మార్కెట్ కి వచ్చినప్పుడు తాడు బొంగరం లేని వాడు సైతం ఉపాన్యాసలతో అదర కొడుతూ మార్కెట్ కీర్తి ప్రతిష్టలు మట్టిలో కలిసే విధంగా వ్యవహరించిన వ్యక్తుల జాబితా త్వరలో బయటపెడుతాం,వారు అడ్డదారిలో చేస్తున్న వ్యాపారం పై ఫోకస్ తో పాటు ఆధారాలు సేకరిస్తున్నాం.వాటి ఆధారంగా క్రిమినల్ కేసులు నమోదయ్యే విధంగా ఫిర్యాదు చేస్తామని మార్కెట్ వర్గాలు హెచ్చరిస్తున్నారు.ఒకవేళ ఇదే నిజమైతే వడ పోతలో నూటికి అరవై శాతం ప్రక్షాళన తప్పదా.బోయిన్ పల్లి మార్కెట్ పరువూ తీసిన వారు పోలీస్ స్టేషన్,కోర్టు చుట్టూ తిరగాల్సిందేనా.?

## "ఎవరి లైసెన్స్,ఎవరు దందా"

అనే కోణంలో బోయిన్ పల్లి మార్కెట్ అధికారులు జోరు మీద దూసుకుపోతున్న రాకెట్లా విధుల్లో ఉన్నారు.ఇకకౌంట్ డౌన్ మొదలైనట్టేను."కోన్ బనేగా కరోడ్ పతి"ఆటలా అధికారుల ప్రశ్నల వర్షం కురిపించక తప్పదు అంటున్నాయి నిన్న బోయిన్ పల్లి మార్కెట్లో మునపేట్ లైన్ లో అధికారుల"హల్ చల్ "నిన్నటి తనిఖీల్లో కొంతమంది అధికారులు ప్రశ్నలకు తడబడుతూ,ఎప్పుడు లేనిది ఇదేమిరా బాబు అంటూ నీళ్ళు మింగుతున్నారు.మరి కొందరైతే తడపడకుండా దాచిన రికార్డులు,తక్ పట్టి దిన చర్య తప్పకుండా నమోదు చేస్తున్నట్లు అధికారులకు వెల్లడించారు.ఇదే ప్రక్రియ రోజు కొనసాగుతే "అసలు, నకిలీ"బయటకు రాక తప్పదంటున్నారు మార్కెట్ వర్గాలు.

## బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ ఈ.వేంకటేశం వివరణ..

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గత కొంత కాలంగా మౌళిక సదుపాయాల కల్పనలో ఆటంకం ఏర్పడడం వాస్తవమే నని,వాటిని ఏ విధంగా పూర్తి చేయాలి అనే కోణంలో నిత్యం ఉన్నతాధికారులతో చర్చిస్తున్నట్లు ఆయన తెలిపారు.మరో విషయం ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్లో కొంతమంది సంబంధం లేని వ్యక్తులు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు.వారిని త్వరలో గుర్తించి,అసలైన లైసెన్స్ దారులు నుంచి వివరణ తీసుకుని "రద్దు లేక మొదటి హెచ్చరికతో అవకాశం కల్పిస్తామని ఆయన అన్నారు.మరో విషయం క్లుప్తంగా వివరించారు.అదేమిటంటే అసలైన లైసెన్స్ దారులు స్థానాల్లో మరో వ్యక్తి వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తే యుద్ధప్రాతిపదికన అలాంటి వారి పై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. అలాగే మార్కెట్ అధికారులు ప్రతి రోజూ గ్రౌండ్లో తనిఖీల ప్రక్రియ నిరంతరము కొనసాగుతుంది అని సెక్రటరీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మరీ ముఖ్యంగా మార్కెటింగ్ డిపార్ట్మెంట్ జారీ చేసిన లైసెన్స్ అమ్మిన లేక కొన్న చట్టరీత్యా శిక్షర్హులే,ఒకవేళ అమాయకులను టార్గెట్ చేస్తూ కొంతమంది మార్కెట్ లో మాకాం వేశారని నా దృష్టికి వచ్చింది.బోయిన్ పల్లి మార్కెట్లో"లైజనింగ్ "చేసే వ్యక్తులను గుర్తించాం,వారి పై కూడా పాలకమండలి ఛైర్మన్ చాలా సీరియస్ గా ఉన్నారు.వారు గతంలో క్రయ విక్రయాలు చేసిన కొన్ని ఆధారాలుసేకరిస్తున్నాం,వాటి ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు చేసే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది.?మరో విషయం లైసెన్స్ లేక కిరాయి ఉంటూ,అసోసియేషన్ లో కీలక హోదాల్లో ఉన్నామంటూ ఫోజులు కొట్టే మేధావులకు బయటకు పోయే "ఈ పాసులు"రెఢీ అవుతున్నాయి.వ్యవసాయ చట్టంలో లొసుగులను ఆధారంగా మార్కెట్ లోకి చుట్టంలా వచ్చిన వారికి అదే చట్ట ప్రకారం చర్యలు తప్పవని గుర్తు చేశారు.అలాగే నిన్న జరిగిన తనిఖీలు ఒక్క "మునపేట్ కేపరిమితం కాదు,అన్ని వైపులా సోదాలు నిర్వహిస్తామన్నారు.తస్మాత్జాగ్రత్త అంటున్నారు మార్కెట్ అధికారులు.ఈ తనిఖీల్లో పాల్గొన్న వారు మార్కెట్ యార్డు ఇన్చార్జ్ జె.సత్యనారాయణ,గ్రేడ్ వన్ మధులిక,గ్రేడ్ టూ మహ్మద్ ఖాజా,ఏఎంసీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి,మహ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# విజువల్ లెర్నింగ్‌తో విద్యలో విప్లవం

## పిల్లల్లో ఆసక్తి రగిలిస్తున్న డా. యాసిన్ అన్వర్ బాషా

**(సుందర్ కల్లూరి- ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)**

పిల్లల్లో చదువుపై ఆసక్తి తగ్గుతున్న నేపథ్యంలో, పుస్తకాలకే పరిమితమైన బోధనకు బదులుగా విజువల్ లెర్నింగ్ ద్వారా విద్యను ఆకర్షణీయంగా మార్చే దిశగా వినూత్న ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ మార్పుకు మార్గదర్శకుడిగా నిలుస్తూ, చూసి నేర్చుకునే విధానంతో విద్యలో కొత్త దిశను చూపిస్తున్నారు ప్రముఖ విద్యావేత్త డా. యాసిన్ అన్వర్ బాషా. సాంప్రదాయ విద్యా విధానంలో పాఠ్యపుస్తకాలపై ఆధారపడిన బోధన ఎక్కువగా ఉండటంతో, విద్యార్థులు కేవలం గుర్తుపెట్టుకునే విధానానికే పరిమితమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో విజువల్ లెర్నింగ్ ఒక శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతోంది. చిత్రాలు, వీడియోలు, యానిమేషన్స్, గ్రాఫిక్స్ వంటి సాధనాల ద్వారా పాఠాలను బోధించడం వల్ల క్లిష్టమైన అంశాలు సైతం సులభంగా అర్థమవుతాయి. విజువల్ లెర్నింగ్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది పిల్లల సహజ స్వభావానికి దగ్గరగా ఉంటుంది. చిన్న వయసు నుంచే పిల్లలు చూసి, అనుభవించి నేర్చుకునే అలవాటు కలిగి ఉంటారు. అదే లక్షణాన్ని బలోపేతం చేస్తూ, విద్యను బోర్‌గా కాకుండా ఆసక్తికరమైన అనుభవంగా మలుస్తుంది. ఫలితంగా, క్లాస్‌రూమ్‌లో విద్యార్థుల పాల్గొనడం పెరిగి, వారు సబ్జెక్ట్‌పై లోతైన అవగాహనను పొందుతున్నారు.ఈ విధానం వల్ల విద్యార్థుల జ్ఞాపకశక్తి మెరుగుపడటమే కాకుండా, సృజనాత్మకత కూడా పెరుగుతోంది. ఒక కాన్సెప్ట్‌ను కేవలం చదవడం కంటే, దాన్ని చిత్ర రూపంలో లేదా వీడియో ద్వారా చూడడం వల్ల అది మెదడులో ఎక్కువకాలం నిలిచిపోతుంది. ఇదే విజువల్ లెర్నింగ్ ప్రధాన బలం.విద్యా వ్యవస్థలో కూడా ఈ మార్పు గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది. టీచర్ కేంద్రిత బోధన నుంచి స్టూడెంట్ కేంద్రిత అభ్యాసానికి మార్పు చోటు చేసుకుంటోంది. డిజిటల్ కంటెంట్ వినియోగం పెరిగి, పాఠశాలలు సాంకేతికతను మరింతగా ఉపయోగించుకుంటున్నాయి. విద్యార్థులు కేవలం పరీక్షల కోసం చదవడం కాకుండా, జీవితానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు సాగుతున్నారు.ఈ మార్పును సాధించేందుకు కృషి చేస్తున్న డా. యాసిన్ అన్వర్ బాషా విజన్ స్పష్టంగా కనిపిస్తోంది. "చదువు అంటే ఒత్తిడి కాదు, ఆనందం" అనే భావనను పిల్లల్లో నాటాలని ఆయన సంకల్పం. అందుకోసం విజువల్ లెర్నింగ్‌ను ఒక శక్తివంతమైన సాధనంగా మార్చుకుని, విద్యను అనుభవాత్మకంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.వీడియోలు, కథలు, యానిమేషన్స్ ద్వారా పాఠాలను చెప్పడం వల్ల విద్యార్థులు క్లాస్‌రూమ్‌లో చురుకుగా పాల్గొంటూ, నేర్చుకోవడాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇది కేవలం బోధన పద్ధతి మార్పు మాత్రమే కాదు, పిల్లల ఆలోచనా విధానాన్ని మార్చే ఒక విద్యా సంస్కరణగా భావిస్తున్నారు నిపుణులు.




విజువల్ లెర్నింగ్ అనేది భవిష్యత్తు విద్యకు దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదుగుతోంది. ఈ మార్గంలో డా. యాసిన్ అన్వర్ బాషా వంటి విద్యావేత్తల కృషి, విద్యను కొత్త ఎత్తులకు తీసుకెళ్లే దిశగా మార్గం సుగమం చేస్తోంది. పిల్లల్లో ఆసక్తిని రగిలించే ఈ మార్పు, రాబోయే తరాల భవిష్యత్తును మరింత ప్రకాశవంతంగా తీర్చిదిద్దనుంది.

# అక్రమ నిర్మాణాలకు చెక్

## డిప్యూటీ కమిషనర్ పుష్పలత హెచ్చరిక

**సీజ్ చేసిన నిర్మాణాలు తిరిగి కడితే కేసులు నమోదు**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**





ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్) కవాడిగూడ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని డిప్యూటీ కమిషనర్ పుష్పలత స్పష్టం చేశారు. టౌన్ ప్లానింగ్ నిబంధనలను విస్మరించి నిర్మాణదారులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే సీజ్ చేసిన నిర్మాణాలను తిరిగి నిర్మించే ప్రయత్నాలు చేస్తే సంబంధిత వ్యక్తులపై పోలీసు కేసులు నమోదు చేస్తామని తెలిపారు.సీజ్ చేసిన స్థలాలపై అమర్చిన ఫ్లెక్సీలు, పట్టీలు తొలగించరాదని స్పష్టంగా ఆదేశించారు. నియమాలను ఉల్లంఘించి వ్యవహరించే వారిపై ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. కవాడిగూడ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.టౌన్ ప్లానింగ్ అధికారులు, న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లు తమ బాధ్యతలను మున్సిపల్ నిబంధనల ప్రకారం కచ్చితంగా నిర్వర్తించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అక్రమాలకు సహకరించినా శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా అక్రమ నిర్మాణాలపై సమాచారం అందించి సహకరించాలని కోరారు. పట్టణ అభివృద్ధి, సక్రమ ప్రణాళిక కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని డిప్యూటీ కమిషనర్ పుష్పలత పేర్కొన్నారు.

# యూనియన్ బ్యాంక్ ముందు ఒక్కగానొక్క చెట్టు - ప్రజలకు ఆశ్రయం

**ప్రజలకు ప్రాణవాయు విచ్చేవి చెట్లే**

**చెట్లు ప్రగతికి మెట్లు.**

**ఎండ నుంచి మనుషులను వాహనాలను రక్షించేవి కూడా చెట్లే.**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూనియన్ బ్యాంక్ ముందు ఉన్న ఒక్కగానొక్క చెట్టు స్థానికులకు వాహనదారులకు పెద్ద ఉపశమనం కలిగిస్తోంది. మండుతున్న ఎండలో ఈ చెట్టు నీడనే ఆశ్రయంగా తీసుకుని ప్రజలు కొంతసేపు విశ్రాంతి తీసుకుంటున్నారు.ప్రతిరోజూ మధ్యాహ్న సమయంలో ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు ఈ చెట్టు కింద వాహనాలను నిలిపి ఎండ నుండి రక్షణ పొందుతున్నారు. పట్టణంలో చెట్లు తగ్గిపోవడంతో ఈ ఒక్క చెట్టు ప్రాముఖ్యత మరింత పెరిగింది.స్థానికులు చెట్ల కొరతపై ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇలాంటి చెట్లను కాపాడటం మాత్రమే కాకుండా మరిన్ని చెట్లు నాటాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. పర్యావరణ సమతుల్యత కోసం పట్టణంలో గ్రీనరీ పెంపు అత్యవసరమని వారు చెబుతున్నారు.ప్రభుత్వం స్థానిక సంస్థలు కలిసి చర్యలు తీసుకుని పట్టణంలో చెట్ల సంఖ్య పెంచితే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మేధావులు రాజకీయ నాయకులు రాజకీయ విశ్లేషకులు తదితరులు చెట్లను పెంచండి మానవ మనుగడను కాపాడండి చెట్లు అన్నిటికి జీవనాధారం అన తెలుసుకోండి అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

## గుంజపడుగు సోలార్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా సహకార సంఘాల బృందం



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రూ. 3. 20కోట్ల వ్యయంతో పిఎం కుసుమ్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను శుక్రవారం రంగారెడ్డి జిల్లా సహకార సంఘాల కార్యదర్శుల బృందం పరిశీలించింది. సోలార్ ప్లాంట్ లో మరో రెండు వారాల్లో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా శరవేగంగా పనులు చేపడుతున్నట్లు సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ బృందానికి వివరించారు. ఈ పవర్ ప్లాంట్ లో రోజుకు 5000 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవి, మార్కెటింగ్ అధికారి సైదులు, శంషాబాద్ సహకార సంఘం కార్యదర్శి అర్జున్, ఉప్పరగూడ కార్యదర్శి గణేష్, తుర్కయంజల్ కార్యదర్శి రాం దాసు, బాలానగర్ కార్యదర్శి జై హింద్, మంథని సహకార సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, సంగినవేని నరేష్, తదితరులు పాల్గొన్నారు .

## స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి.

**డీఎంకు వినతి పత్రం అందజేత.**

**జిల్లా కమిటీ సభ్యులు బూడిది గణేష్.**



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని నియోజకవర్గం పరిధిలోఉద్యోగాల కుదింపు పేరుతో తొలగించిన ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో మంథని ఆర్టీసీ డిఎం గారికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగాల కుదింపు పేరుతో బస్టాండ్ మరియు డిపోలో పనిచేస్తున్న మహిళ స్వీపింగ్ కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు రోజు పని చేస్తేనే పూట గడవని పరిస్థితుల్లో ఉన్న కష్టజీవులను తొలగించి వారి పొట్ట కొట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో డిపో మరియు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిశుభ్రంగా చేస్తున్న కష్టజీవులను తొలగించడం అంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేయడమే అని అన్నారు ఆర్టీసీ యాజమాన్యం కార్మిక కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తొలగించిన స్వీపింగ్ కార్మికులను యధావిధిగా కొనసాగించి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుల ఏల్పుల సురేష్ స్వీపింగ్ కార్మికులు రాజేశ్వరి వెంకటమ్మ రాజేశ్వరి తదితర కార్మికులు పాల్గొన్నారు

## పాత పగలతో దాడి - ముగ్గురు అరెస్ట్, మరికొందరు పరారీలో...

**- బోయినిపల్లి ఎస్సై : రమాకాంత్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలో పాత పగల నేపథ్యంలో దాడి ఘటన చోటుచేసుకుంది. ఏప్రిల్ 9, 2026న గ్రామానికి చెందిన సింగిరెడ్డి వెంకటేష్, ఆయన తల్లి రమపై అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో వారికి తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ ఘటనపై వెంకటేష్ తండ్రి సింగిరెడ్డి సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. దాడిలో పాల్గొన్న అనుముల మహేందర్, కొంకుటి శ్రీనివాస్, కొంకుటి సాయి కృష్ణలను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దాడికి ఉపయోగించిన స్టీల్ రాడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఇతర నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

# మంచిర్యాల ప్రాంతంలోని విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై, పదునైన పదజాలంతో రూపొందించిన వార్తా కథనం ఇక్కడ ఉంది

**- గురువులంటే 'సేల్స్ మెన్'లా?**

**విద్యాసంస్థల యజమానుల అమానుషం!**

**- ఎండలో గురువులకు విద్యాసంస్థలో ఏం పని**

**ఒంటిపూట బడిలో గురువులకు సెలవులు ఎందుకు ఇవ్వరు**

**కొన్ని విద్యాసంస్థల్లో గురువులను ఎండలో అడ్మిషన్స్ కి పంపుతున్నారని**

**ఒక యజమాని వెల్లడి యాజమాన్యాల పై గురుదక్షిణ సంఘం ఆగ్రహం**



మంచిర్యాల( ప్రశ్నన్యూస్) అక్షరాలు దిద్దించి, భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన గురువులను కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు కూలీల కంటే హీనంగా చూస్తున్నాయి. ముఖ్యంగా మంచిర్యాల సీసీసీ పరిసరాల్లోని విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మానవత్వం మరిచి, కేవలం లాభాలే ధ్యేయంగా సాగుతున్న ఈ సంస్థల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**- శ్రమ దోపిడీ.. బెదిరింపుల పర్వం**

విద్యార్థుల నుంచి 12 నెలల ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు, ఉపాధ్యాయులకు మాత్రం 10 నెలల వేతనం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయి. ఆ వచ్చే జీతం కూడా సమయానికి అందదు. ఒక్క నిమిషం ఆలస్యమైతే సి.ఎల్. (జా) కట్ చేసే యాజమాన్యం, ఉపాధ్యాయులతో మాత్రం గొడ్డు చాకిరీ చేయిస్తోంది.

**బోధనతో పాటు వసూళ్లు:** పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థుల ఇంటికి వెళ్లి ఫీజులు వసూలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారు.

**అడ్మిషన్ల టార్గెట్:** ఈ మండుటెండలో ఉపాధ్యాయులను 'సేల్స్ మెన్, సేల్స్ వుమెన్' లాగా ఇంటింటికి తిప్పుతున్నారు. "అడ్మిషన్లు తెస్తేనే ఉద్యోగం.. లేదంటే మానేయండి" అంటూ బహిరంగంగానే బెదిరింపులకు దిగుతున్నారు.

**- మహిళా గురువుల రోదన**

మహిళా ఉపాధ్యాయులు అటు కుటుంబాన్ని, ఇటు ఉద్యోగాన్ని సమన్వయం చేసుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుతున్న ఎండలో మధ్యాహ్నం వేళ కూడా విశ్రాంతి లేకుండా తిరగాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఎండ దెబ్బ తగిలి ఆరోగ్యానికి ఏదైనా హాని కలిగితే బాధ్యత ఎవరిది? అని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. "మేము ఎవరికీ భయపడము.. విద్యాధికారులు మా మాటే వింటారు" అంటూ అమన్ వంటి కొందరు కరస్పాండెంట్లు అహంకారపూరితంగా వ్యవహరించడం శోచనీయం. ఎవరైనా ప్రశ్నిస్తే ఉద్యోగాల నుంచి తొలగించి, ఇతర సంస్థల్లో చేరకుండా అడ్డుకుంటూ కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు.

**- గురుదక్షిణ సంఘం డిమాండ్**

- ఈ అరాచకాలపై గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- ఒంటిపూట బడులు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా హాఫ్ డే ప్రకటించాలి.
- ఎండలో తిప్పే అమానుష పద్ధతులను తక్షణమే నిలిపివేయాలి.
- విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.
- విద్యాబుద్ధులు నేర్పే గురువులను వేధించడం అంటే సమాజ భవిష్యత్తును చీకట్లోకి నెట్టడమే. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి ఈ 'విద్యా వ్యాపారవేత్తల' ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని బాధితులు కోరుతున్నారు.

# ఘనంగా కేఎస్ పీపీ 4వ స్నాతకోత్సవం

**- ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ పూర్వ సీఈవో 35 మంది పట్టాల ప్రదానం**

**- నలుగురు ప్రతిభావంతులకు బంగారు పతకాలు బహూకరణ**




పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తన నాలుగో స్నాతకోత్సవాన్ని ఏప్రిల్ 10, 2026న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఒక లాంఛనప్రాయ విద్యా ఊరేగింపు (అకడమిక్ ప్రొసెషన్)తో ప్రారంభమై, సందర్భానికి తగ్గ గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించింది.ఈ వేడుకలో నీతి ఆయోగ్ పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అమితాబ్ కాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో, ఆయన నూతన ఆవిష్కరణలు, సమగ్రత, దేశ నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తూ, ప్రజా విధానం, పరిపాలనకు అర్థవంతంగా దోహదపడాలని పట్టభద్రులైన విద్యార్థులను ప్రేరేపించారు. బలమైన ఆవిష్కరణ వ్యవస్థ కోసం పిలుపునిస్తూ, పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలని, స్టార్టప్ లకు మద్దతు ఇవ్వాలని, రిస్క్ క్యాపిటల్ ను పొందేందుకు వీలు కల్పించాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న భారతదేశ ఆశయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఈ దార్శనికతను సాధించడంలో యువ నిపుణులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. భారతదేశ పురోగతిని గురించి ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలలో వేగవంతమైన పురోగతిని ఆయన ఉదహరించారు. డిజిటల్ చెల్లింపులలో నాయకత్వం, కోడిడ్-19 వ్యాక్సినేషన్ల వంటి భారీస్థాయి ప్రజా సేవల పంపిణీని కూడా ఆయన ప్రస్తావించారు. కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి రంగాలలో డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) యొక్క పరివర్తనాత్మక సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. వర్తమాన కాలాన్ని 'భారతదేశ దశాబ్దం'గా అభివర్ణిస్తూ, అమితాబ్ కాంత్ దేశానికి ఉన్న జనాభా పరమైన ఆధిక్యతను ఎత్తిచూపుతూ, పట్టభద్రులు ఆశావాదంతో, నూతన ఆవిష్కరణతో, దేశ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా సంతకం కోసం డిగ్రీ రికార్డులను సమర్పించారు. విద్యార్థి ప్రతినిధి అనుష్క శర్మ స్నాతకోత్సవ ప్రసంగం చేయగా, కేఎస్ పీపీ అధ్యాపకురాలు డాక్టర్ వసుధా కడ్జు వందన సమర్పణ చేశారు. కేఎస్ పీపీ డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ కూడా పాల్గొన్నారు.

పబ్లిక్ పాలసీ, పరిపాలన రంగంలో తమ వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించనున్న పట్టభద్రుల బృందానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది

## మారుతీ నగర్ కాలనీ సీసీ రోడ్డు పనులకు గ్రీన్ సిగ్నల్



అమీన్‌పూర్(ప్రశ్న న్యూస్ ) పటాన్చెరు పరిధిలోని మారుతీ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం కాలనీ వాసులు చేసిన విజ్ఞప్తికి సానుకూల స్పందన లభించింది. కాలనీ ప్రెసిడెంట్ వంశీ ప్రియా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రతినిధులు, కాలనీ సభ్యులు కలిసి పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీలో రోడ్డు సమస్యలను వివరంగా వివరించిన వంశీ ప్రియా రెడ్డి, త్వరితగతిన సీసీ రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన కాట శ్రీనివాస్ గౌడ్ గారు కాలనీ ప్రజలకు హామీ ఇస్తూ, అతి త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ హామీపై కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన కాట శ్రీనివాస్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ కమిటీ మరియు నివాసితుల తరఫున ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.కాలనీ అభివృద్ధికి సంబంధించిన మరిన్ని సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్థానిక నాయకత్వం పేర్కొంది.

## అండర్ అమ్మవారికి ఉంజలి సేవచవం



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్ఠింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.

## జాతీయ ఈ గవర్నెన్స్ అవార్డులో యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రదానం చేసే జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డుల లో ఈ సంవత్సరం ఆధ్యాత్మికత, పర్యాటకం (టెంపుల్) కేటగిరీలో తెలంగాణ నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ఎంపిక కాబడిన నేపథ్యంలో ఈ గవర్నెన్స్ ఢిల్లీ అధికారుల బృందం దేవస్థానంనకు విచ్చేసి రెండు రోజుల నుండి దేవస్థానం నందే



ఉండి అమలుపరచబడుచున్న ఈ ఆఫీస్, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడిన ఆన్లైన్ సేవలను ఈ హుండీ,కంప్యూటరైజేషన్ సేవలు కియాస్క్ మిషన్ ద్వారా సేవలు వాటి నిర్వహణ తీరును, భవిష్యత్తులో పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయుటకు అవకాశము కలిగియున్న తదితర అంశములను పరిపాలన నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించి నివేదికను రూపొందించినారు. ఈ నివేదిక ఆధారముగా యాదగిరిగుట్ట దేవస్థానం కూడా ఇట్టి అవార్డుకు ఎంపిక కాబడుటకు అవకాశము కలదు. ఈ సందర్భంగా పరిశీలనకు విచ్చేసిన మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ అధికారులైన రాకేష్, రాజేష్ లు దేవస్థానం నందు అమలుపరచబడుతున్న సేవల పట్ల సంతృప్తిని వ్యక్తపరిచి నివేదికను రూపొందించినట్లుగా పేర్కొన్నారు.

# ఆలయ భూముల కబ్జాలకు అధికారుల వత్తాసు

- ఆలయ భూముల అన్యాక్రాంతంపై చర్యలేవి
- కబ్జాకోరుల భూ ధాహనికి బలవుతున్న దేవాలయ భూములు
- వేణుగోపాలస్వామి ఆలయం భూముల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి
- ఆలయ భూముల పరిరక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా వానరసేన ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం

బడంగ్‌పేట్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన సుమారు 19 ఎకరాలు 5 గుంటల దేవాదాయ భూమిపై జరుగుతున్న అక్రమ కబ్జా ప్రయత్నాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని రాష్ట్రీయ వానరసేన సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

దేవాలయానికి సంబంధించిన పవిత్ర ఆలయ భూమిని కొందరు దుండగులు, రాజకీయ ఆశ్రయం పొందిన భూకబ్జాదారులు లక్ష్యంగా చేసుకోవడం దారుణమని ఆరోపించారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించడమేకాక, అక్రమంగా ఈ భూమికి ఎన్‌వోసీ పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు ప్రయత్నాలు,
పైరవీలు జరుగుతుండడంతో ప్రభుత్వ యంత్రాంగం డొల్లతనం బయటపడిందని అంటున్నారు. దేవాదాయ ఆస్తులపై జరుగుతున్న ఈ విధమైన దాడులు కేవలం భూకబ్జా మాత్రమే కాదని, ఇది హిందూ ధర్మంపై జరుగుతున్న దాడిగా రాష్ట్రీయ వానరసేన హెచ్చరిస్తుంది. ఆలయ భూములపై జరుగుతున్న అక్రమ భూకబ్జా ప్రయత్నాలను వెంటనే అడ్డుకోనిఈ భూకబ్జా దందాకు పాల్పడుతున్న భూభకాసురులు వారి వెనుక ఉన్న రాజకీయ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఆలయ భూమి చుట్టూ ప్రభుత్వ ఆధీనంలో శాశ్వత ఫెన్సింగ్ ఏర్పాటు చేసి వెంటనే హెచ్చరిక బోర్డులను పునరుద్ధరించి, ఎట్టి పరిస్థితుల్లోను ఈ భూమికి సంబంధించి ఎన్‌వోసీ జారీ చేయకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ భూకబ్జా వ్యవహారంలో వెంటనే ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రీయ వానరసేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆలయ భూములను పరిరక్షించేందుకు ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాష్ట్రీయ వానరసేన ®

"ఆలయ భూముల కాపలాదారులు"

# దుష్ప్రభావాలు లేని సురక్షితమైన చికిత్సే హోమియో ప్రత్యేకత

## డాక్టర్. రమేష్ బాబు





ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపరచడం కోసం సురక్షితమైన హోమియోపతి వైద్య చికిత్స విధానాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ బాబు అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో శుక్రవారం నాడు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న డాక్టర్ రమేష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి హోమియోపతి వైద్య విధాన పితామహుడు, డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానెమాన్ చిత్ర పటానికి పూలమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తు హోమియోపతి చికిత్స ద్వార తక్కువ ఖర్చుతో, దుష్ప్రభావాలు లేకుండా వ్యాధులను మూలాల నుంచి నయంచేయడంలో హోమియోపతి వైద్య విధానం ప్రాముఖ్యతను సంతరించుకుందని, ప్రజారోగ్య సంరక్షణలో హోమియోపతి వైద్య విధానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ -1. డాక్టర్ వీణారాణి ఆర్ఎంఓ- 2. డాక్టర్ శ్వేత, సీనియర్ మెడికల్ ఆఫీసర్ (హోమియో) డాక్టర్. జ్యోతిర్మయి, నర్సింగ్ సూపరింటెండెంట్లు. గ్రేస్ కార్బెట్, కోటేశ్వరమ్మ, మోహతాడ, ఎల్ఎస్టీ, టీఎన్జీఓ అధ్యక్షులు. వాసు, ఫార్మసిస్ట్ (ఆయుర్వేద) వి. వేణు కుమార్ తదితరులు పాల్గోన్నారు.

### సమతౌల్య ఆరోగ్యానికి

## హోమియోపతి ఉత్తమమైన మార్గం

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**




**జగిత్యాల:** సమతౌల్య ఆరోగ్యానికి హోమియోపతి ఉత్తమమైన మార్గం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవం ఆయుష్ డే నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవుని జీవన విధానంలో యోగ భాగం కావాలన్నారు. భారతదేశ సనాతన వైద్యం హోమియోపతి అని, ప్రపంచంలో మొదటి కటరాక్ట్ చికిత్స చేసింది సుశ్రుతుడని, రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేమన్నారు. అంతకుముందు హోమియోపతి వైద్య సృష్టి కర్త డాక్టర్ సి.ఎఫ్.ఎస్.హెన్మాన్ జయంతి ని పురస్కరించుకుని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డియం హెచ్ఓ సుజాత, డిప్యూటీ డియం హెచ్ఓ శ్రీనివాస్, సూపరిండెంట్ డాక్టర్.కృష్ణ మూర్తి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్, డాక్టర్ నరేశ్, కౌన్సిలర్లు ప్రశాంత్ రావు, దుమాల రాజ్ కుమార్, సర్పంచ్ మోహన్ రెడ్డి, ఏవో మెప్మ శ్రీనివాస్, నాయకులు కోటేశ్వర రావు, ప్రవీణ్ రావు,నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### పోషణ అభియాన్‌తో

## ఆరోగ్య మెరుగుదలే లక్ష్యం



**నిర్మల్-భైంసా,** గర్భిణీలు,బాలింతలు,చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే పోషణ అభియాన్ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు.భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బందికి అందించిన మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ,ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను తక్షణమే నమోదు చేసి ప్రభుత్వానికి చేరవేయడం సులభతరం అవుతుందని తెలిపారు.దీని ద్వారా సేవల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు

## అందుబాటులోకి తేవాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి బ్యూరో** ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా తయారవుతున్న ఆహార పదార్థాల వివరాలను నిర్వహణ సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, కార్యాలయాలకు విచ్చేసే ఉద్యోగులు, ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సిరిధాన్యాలు (మిల్లెట్స్)తో తయారుచేసిన ఇడ్లీ, దోశ వంటి ఆరోగ్యకరమైన వంటకాలను క్యాంటీన్‌లో అందుబాటులోకి తేవాలని సూచించారు. క్యాంటీన్ నిర్వహణ విధానంపై వివరాలు సేకరించి, ఎన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో నాణ్యమైన, తాజా ఆహార పదార్థాలనే విక్రయించాలని, శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ పర్యటన సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను రుచి చూసి, మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి రైతు భరోసా, మెంతా తుఫాన్ నష్టపరిహార చెక్కుల దిక్కేలేదు.

**హుస్నాబాద్** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుంది యాసంగి నాట్లు పూర్తవుతున్న ఇప్పటివరకు రైతు భరోసా సంబంధించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు భూక్య సంపత్ ఆరోపించారు. వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో అకాల వర్షాలకు పత్తి,మక్కా, వరి పంటలకు సంబంధించి రైతులకు మెంతా తుఫాన్ తో అసలు పెట్టుబడి కూడా రాకుండా పోయిందని, క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి సంబంధిత రైతుల పాసుపుస్తకం బ్యాంకు ఖాతా జిరాక్స్ తీసుకొని మళ్లీ రబి సీజన్ వచ్చినా నష్టపరిహారం చెక్కుల జాడే లేదుని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని గత ఖరీఫ్ రవి సీజన్లో సంబంధించి ఇప్పటివరకు బోనస్ డబ్బులు జమ కాలేదన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

### రెండు రోజులపాటు

## పోలీసు కస్టడీకి డ్రగ్స్ కేసు నిందితులు

**రంగారెడ్డి** మొయినాబాద్ ఫామ్హౌస్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత శర్మలను పోలీసులు రెండు రోజుల కస్టడీ ముగిసిన అనంతరం రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు.తదుపరి విచారణ కోసం నిందితులను మరో ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టును అభ్యర్థించారు. అయితే, కేసు వివరాలు పరిశీలించిన న్యాయస్థానం పూర్తిగా ఐదు రోజులు మంజూరు చేయకుండా, కేవలం మరో రెండు రోజుల కస్టడీకి మాత్రమే అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు మిగిలిన రోజుల్లో మరింత కీలక సమాచారం సేకరించేందుకు విచారణను వేగవంతం చేయనున్నారు. కేసులో మరిన్ని వ్యక్తుల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది.

## ఘనంగా శ్రీ భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**తాండూరు..**శ్రీ భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 3 వరోజు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు మేడి మహేష్ కుమార్, దేవాలయ ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు లో, భద్రేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. రాత్రి 11 గంటల తర్వాత ప్రారంభమైన ఈ పల్లకి సేవ గంజ్ లోకి వెళ్ళి అర్ధరాత్రి రెండు గంటలు దాటే వరకు భక్తిరసంతో కొనసాగింది. పల్లకి సేవకు ముందు భజనలు, ఆటపాటలు మరియు బొమ్మల కొలను తో వాతావరణం భక్తిమయంగా మారింది. పురంతాయాల ఆటపాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో వీరశైవ సమాజం సభ్యులు, పట్టణ ప్రముఖులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ఘన స్వాగతం పలికారు. నగరేశ్వర భజన మండలి, వీరశైవ సమాజం, ఆర్యవైశ్య సమాజం సభ్యులు అడుగడుగునా అల్పాహారాలు ఏర్పాటు చేసి భక్తులకు అందించారు.

## యోగాతో మెరగైన ఆరోగ్యం

**వికారాబాద్** ప్రతి రోజు జీవితంలో యోగ చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా జడ్ పి సి ఇ ఓ సుధీర్ తెలిపారు. నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా అంతర్జాతీయ హ్వామియోపతీ డే సందర్బంగా ఆయుష్ అధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సుధీర్ మాట్లాడుతూ యోగ అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధనంగా గుర్తించబడిందని, రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి శక్తి మరియు మనసుకు ప్రశాంతత లభిస్తాయని, యోగా మన శరీరానికి, మనసుకు సమతుల్యతను అందించే సాధనమని తెలిపారు. యోగా సాధన ద్వారా జీవనశైలిలో మార్పు వస్తుందని, అనేక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా యోగా సాధనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా యోగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరము కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ హ్వామియోపతీ డే రోజు శ్యామియోల్ హనిమ్యాన్ జన్మ దినం ఉనందున అయన చిత్ర పటానికి పులా మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వర్ణ కుమారి , మిషన్ భగిరథ రవి కుమార్ , బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహ రెడ్డి , అయుష్ ఇంచార్జి అధికారి డాక్టర్ సునీత,డి పి ఏం వంశి ,ట్రైనర్స్ సంధ్య , రాజేష్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాతబస్తీలో కార్డన్ అండ్ సెర్చ్

**హైదరాబాద్** చార్మినార్ జోన్ డీసీపీ, జోన్ అధికారులతో కలిసి భవానీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సెర్చ్ మరియు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్డెన్ సెర్చ్ మరియు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో చార్మినార్ జోన్ అధికారులు అందరూ పాల్గొన్నారు. కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ సమయంలో పోలీసులు నంబర్ ప్లేట్లు లేని 69 వాహనాలను స్వాధీనం చేసుకుని, గన్నా నసీర్తో సహ భవానీ నగర్కు చెందిన 6 మంది రౌడీ షెటార్లను అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్లో భవానీ నగర్ పోలీసులు 11 మంది అనుమానిత రౌడీ షీటర్లను పట్టుకున్నారు. సోదాల సమయంలో పోలీసులకు పీడీఎస్ బియ్యం గోడౌన్ గురించి సమాచారం అందింది. వెంటనే వారు తలబ్కట్టా ప్రాంతంలో దాడులు చేసి, నిందితుల వద్ద నుండి 10 పీడీఎస్ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, తలబ్కట్టాలోని అమన్ నగర్ నివాసి, 25 ఏళ్ల మహమ్మద్ హాజీ అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

## లాయర్ దారుణ హత్య



**పల్నాడు** చిలకలూరిపేట (మం)యడవల్లి సమీపంలో లాయర్ దారుణ హత్య కు గురయ్యాడు. చీమకుర్తి కి చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీరామ్ హరి ప్రసాద్ ను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసారు. యడవల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రక్కన బండ రాయి తో కొట్టి చంపారు. చిలకలూరిపేట రూరల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు.లాయర్ హరి ప్రసాద్ పై స్యూటి పడిఉండడంతో ఈ ఘటన ప్రమాదమా లేక మరేదైన కుట్ర ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

### మొక్కజొన్న రైతులకు

## మద్దతుగా ప్రజా ప్రభుత్వం

**- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల** రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం డీసీ ఎంఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో 25శాతం అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు. ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మెక్కజోన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు. రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షిస్తాం

**- కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత**



అమరావతి(ప్రశ్న న్యూస్) కడప జిల్లా ఖాజీపేటలో విద్యార్థిని బలిగొన్న ప్రేమోన్మాది ఘాతుకంపై జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువతి హత్యకు గురికావడం మనస్సును కలిచి వేస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. నిందితుడు ఎంతటివాడైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, బాలికలపై పట్ల ఉన్మాదిలా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. పెళ్లి చేసుకోవాలంటూ, యువతి ఇంటికి వెళ్లి గొంతు కోయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విచక్షణ మరిచి, ఎంతో భవిష్యత్తు కలిగిన యువతిని బలి కొనడం దారుణమన్నారు. నిందితుడు వెంకటేష్ క్షమించరాని నేరం చేశాడన్నారు. ప్రేమోన్మాదికి చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. యువతి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి సవిత, అండగా ఉంటామన్నారు. భవిష్యత్తులో మరెవరూ మహిళలు, బాలికల వైపు కన్నెత్తు చూడకుండా ఉండేలా చట్టపరంగా నిందితుడిని శిక్షిస్తామన్నారు. మహిళల పట్ల సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజని హెచ్చరించారు. యువత బాధ్యతతో మెలుగుతూ, డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మగ బిడ్డల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పుడూ వారిపై ఓ కన్నేసి ఉంచాలని అన్నారు. నైతిక విలువలతో కూడిన జీవనం సాగించేలా చూడాలని మంత్రి సవిత సూచించారు.

## ఘనంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్

# కుమార్ జన్మదిన వేడుకలు

**- ఏలూరు జిల్లావ్యాప్తంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు**

**- గ్రామ గ్రామాన హోరెత్తిన అభిమానం.**



**ఏలూరు(ప్రశ్న న్యూస్)** ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలను జిల్లావ్యాప్తంగా టీడీపీ నాయకులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గ్రామగ్రామాల్లో టీడీపీ పార్టీ కార్యకర్తలు, నేతలు, ఎంపీ అభిమానులు శుక్రవారం ఉదయం నుంచే కేక్ కటింగ్ లు, అన్నదానాలు, ప్రత్యేక కార్యక్రమాలతో సందడి చేశారు. ఉదయం ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అఖిలాంధ్ర దివ్యాంగుల సంస్థ (ఎ డి యస్ యస్ ) ఏలూరు జిల్లా అధ్యక్షులు మామిడిపల్లి నాగభూషణం ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఎంపీ కి శుభాకాంక్షలు తెలిపారు. భారీగా తరలివచ్చిన దివ్యాంగులు ఎంపీకి శుభాకాంక్షలు చెబుతూ, దివ్యాంగుల సంక్షేమానికి ఎంపీ చేస్తున్న కృషిని గుర్తుచేశారు. పార్టీ అభిమానులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలను గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది మరింత ఘనంగా, కోలాహలంగా నిర్వహించడం విశేషంగా చెప్పవచ్చు.

# ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు(ప్రశ్న న్యూస్ ) నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి వివరించగా, వాటిని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అర్జీలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలకు వెంటనే స్పందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# బీసీ రిజర్వేషన్లు కల్పించాకే డీలిమిటేషన్ చేయాలి

**- బీసీ సంఘం నేతలు : కొండ దేవయ్య, పాలాస నరేందర్**

**- రాష్ట్ర వ్యాప్తంగా పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపాలని పిలుపు**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించనున్నారు. బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, చట్ట సభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాకే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 16.5% సబ్ కోటా ఇవ్వాలని, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ పొలాస నరేందర్ పిలుపునిచ్చారు.

# భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో మరింత వేగం పెంచాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ(ప్రశ్న న్యూస్) భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం భద్రకాళి చెరువులో కొనసాగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కాజీపేట మండలం అమ్మవారిపేటలోని ప్రభుత్వ స్థలాలలో డంపింగ్ చేస్తున్న పూడిక మట్టిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో జరుగుతున్న పూడికతీత పనుల పురోగతిని తెలుసుకుని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

భద్రకాళి చెరువులో తీస్తున్న పూడిక మట్టిని ప్రభుత్వ భూముల్లో క్రమపద్ధతిలో నిల్వ చేయాలని, భూముల పరిరక్షణకు ఇది ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పూడికతీత పనులను మే 15 నాటికి పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మవారిపేటతో పాటు ఇతర ప్రాంతాలలో పూడిక మట్టిని నిల్వ చేస్తున్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తం 7.70 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు సుమారు 2 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత పూర్తయిందని, మిగిలిన పనులను వేగవంతం చేసి లక్ష్యాన్ని సమయానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాగునీటి పారుదల శాఖ ఈఈ కిరణ్ కుమార్, డిఈ మధుసూదన్ రెడ్డి, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఏఈ శ్యామ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

**-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా(ప్రశ్న న్యూస్)** కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఏసిపి వెంకట్ రెడ్డి సమాజ సేవ కోసం నాయకులను తయారు చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం అండగా నిలుస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ మదర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని రాధిక చౌరస్తాలో గల పరివార్ హోటల్లో క్లబ్ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి(వార్తా చారి)అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయనతోపాటు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, ఉప్పల్ ఏసిపి వెంకట్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమం కోసం తమ వంతు సహకారం




ఉంటుందన్నారు. ముఖ్యంగా పాత్రికేయులకు డబల్ బెడ్ రూమ్ నివాసాలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం, ఆరోగ్య స్కీం అమలుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. పాత్రికేయుల పాత్రకు తమ వంతు సహకారం ఉంటుందని ఉప్పల్ ఏసిపి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న పాత్రికేయులంతా బాగుండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఎలా నాలుగు స్తంభాలలో అతి కీలకమైన పాత్రికేయుల వ్యవస్థ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమాధ్యక్షులు, కాప్రా ప్రెస్ క్లబ్ మదర్ కమిటీ నూతన అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి పేర్కొన్నారు. సమాజం కోసం నాయకుల ఎదుగుదల కోసం సమాజంలోని రుగ్మతల రూపుమాపడానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల ఆర్థిక సామాజిక మానసిక స్థాయికి ప్రతి ఒక్కరు సహకరించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన కమిటీ లో అధ్యక్షులు వడ్లోజు జ్యోతిర్మయాచారి (వార్త చారి), ప్రధాన కార్యదర్శి ఆదిమూల శ్రీనివాస్, కోశాధికారి వట్టిపల్లి సురేష్, ఉపాధ్యక్షులు లక్కడి బాల్రెడ్డి కార్యనిర్వాక కార్యదర్శి గడ్డమీద బాలరాజు గౌడ్, కార్యదర్శిగుమ్మడి రోజా రాణి ప్రమాణ స్వీకారం చేశారు . టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ సమాజంలోని అవకతవకలను ఎత్తి చూపే క్రమంలో జర్నలిస్టులు డేగ కన్ను వేయాలన్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రముఖ సంఘ సేవకులు లయన్ మాణిక్ రెడ్డి పాత్రికేయ కుటుంబాలకు 32 మందికి కుట్టుమిషన్లను అందజేశారు. కుషాయిగూడ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సబ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, సతీష్ విజయ్ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఐలా చైర్మన్ గోవింద్ రెడ్డి, టిఫ్ చైర్మన్ సుధీర్ రెడ్డి చర్లపల్లి ఐల మాజీ చైర్మన్ రోషి రెడ్డి జలంధర్ రెడ్డి, గోపాలరావు, తాటి శ్రీనివాస్ వెంకటేశ్వర్ రెడ్డి,లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి డిస్టిక్ కలెక్టర్ గవర్నర్ కళ్యాణ్ కృష్ణారెడ్డి డిస్టిక్ వైస్ డిస్టిక్ మొదటి గవర్నర్ డాక్టర్ మండా సురేష్, డిస్టిక్ సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ శేఖర్ రెడ్డి, కాప్రెసరికి లీప్టి కమిషనర్ శ్రీహరి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, బిజెపి అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, సిపిఐ జాతీయ నాయకులు వి ఎస్ బోస్, సిపిఎం నాయకులు యాదగిరిరావు కోమటి రవి, బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగు రాజిరెడ్డి, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కనుకుల రజినీకాంత్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, రాంప్రదీప్ మునుగంటి,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి, బొంతు శ్రీదేవి,గుండారపు శ్రీనివాసరెడ్డి ప్రభుదాస్ పొన్నాల దేవేందర్ రెడ్డి,కమిటీ సలహాదారులు చంద్రమౌళి,కేసి మోహన్, కేసి మోహన్ సత్యనారాయణ, కడియాల రమేష్, కొత్త శ్రీనివాసరావు,, ఉల్లోజు శ్రీనివాస్, కీసరి సహదేవా చారి, వేముల శంకర్, శ్రీరామ్ శ్రీనివాస్, విజయ్ కుమార్, నర్సింగ్ రావు గౌడ్ గుమ్మడి ప్రసాద్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ పనితీరును

# పరిశీలించిన కలెక్టర్



**నిజామాబాద్,** మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు వీలుగా ఎడపల్లి మండలం జానకంపేట వద్ద ఏర్పాటు చేసిన ఆన్లైన్ బూస్టర్ సిస్టమ్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. దీని పనితీరు, ప్రయోజనాల గురించి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిట్టచివరన ఉండే ఆవాసాలకు కూడా తాగునీరు చేరుకునేందుకు ఈ విధానం దోహదపడుతుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతగిరి, పోచారం గ్రామాలకు సైతం తాగునీటి సరఫరా కోసం ఇదేతరహా ఏర్పాట్లు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తుగానే చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ప్రతి ఆవాస ప్రాంతానికి రక్షిత మంచి నీరు సరఫరా అయ్యేలా పక్కాగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ లు రాకేష్, స్వప్న తదితరులు ఉన్నారు.

## భారతీయ వైద్య విధానం

# ప్రపంచానికి ఆదర్శం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల** భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుష్ వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత ప్రోగ్రాం అధికారులతో హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతీయ వైద్య విధానం ఆదర్శంగా నిలిచిందని ఎన్నో రకాల వైద్య పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసే విధానాలను అవలంబించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ వైద్య వ్యవస్థలో హోమియో ఆయుర్వేదం యునాని యోగ వంటి అనేక పద్ధతులలో వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉందని కీళ్ల నొప్పులు మధుమేహం రక్త పటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి న్యాచురోపతి యోగ వంటి విధానాల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అతి సాధారణ ఖర్చులతో ప్రకృతికి దగ్గరగా యోగ ఫిజియోథెరపీ ద్వారా అందించే చికిత్సకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని ప్రభుత్వం చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగు తుందని గ్రామీణ స్థాయి నుండి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని మన జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్యులు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో

# శిశుపోషణ పక్వాడ కార్యక్రమం



**జగిత్యాల/ బుగ్గారం: 10 ఏప్రిల్** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెలుగొండ గ్రామంలో శిశు పోషణ పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు వెలుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో శిశు సమగ్ర అభివృద్ధి సూపర్వైజర్ నీలిమ ఆధ్వర్యంలో శిశు పోషణ పక్వాడకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిశుపోషణపై పిల్లలకు గర్భిణీ తల్లులకు బాలింతలకు పాలు గుడ్లు పోషకమైన పదార్థాలు అవగాహన మరియు స్థానికంగా దొరికే కూరగాయలు ఆకుకూరలు పండ్లు సాంప్రదాయ ఆహార పద్ధతులను గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నీలం నందిని వార్డు సభ్యులు సెక్రెటరీ శైలజ అంగన్వాడీ టీచర్స్ పద్మ రజిత రమాదేవి ఎం (ఎల్ హెచ్ పి) సౌమ్య,ఏఎన్ ఎం జయసుధ, ఆశా కార్యకర్తలు శారద, నాగమణి పిల్లల తల్లులు గ్రామంలోని ప్రజలు, ఇతర సభ్యులు తదితరులు హాజరైనారు.

# అధికారం ఉందా... ఆపేది ఎవరు.?

**- కేఎల్ఐ కాలువ మట్టి దోపిడీపై గ్రామస్తుల ఆగ్రహం**

**- కల్వకుర్తి పట్టణంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా - కలెక్టర్ స్పందించే నా.? అడ్డుకట్ట వేసేనా.?**



కల్వకుర్తి (ప్రశ్న న్యూస్) కల్వకుర్తి పట్టణం, సిలార్ పల్లి అధికారుల నిర్లక్ష్యం, స్థానిక నాయకుల కనుసైగల మధ్య ప్రభుత్వ ఆస్తి బహిరంగంగా దోచుకుపోతున్న ఉదంతం సిలార్ పల్లి గ్రామంలో వెలుగుచూస్తోంది. కేఎల్ఐ కాలువకు సంబంధించిన మట్టిని అక్రమంగా తవ్వి, టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా రోజూ రవాణా చేస్తున్నా, ఆపే వారే లేరన్న విమర్శలు స్థానికుల నుండి తీవ్రంగా వెల్లువెత్తుతున్నాయి.గ్రామస్థుల కథనం ప్రకారం సంవత్సరాలుగా ఇదే దందా కొనసాగుతుండగా, ఇటీవల మరింత వేగం పెరిగింది. జేసీబీలు ఉపయోగించి కాలువలోని మట్టిని భారీగా తవ్వి, రాత్రింబవళ్లు టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ మట్టి రవాణా వెనుక స్థానిక ప్రజాప్రతినిధుల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్‌కు విషయం తెలిసినా చర్యలు తీసుకోకపోవడం, పైగా ఈ వ్యవహారం ఆయన కనుసైగల్లోనే సాగుతోందన్న స్థానికుల నుండి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాజీ సర్పంచ్ హయాంలో కూడా ఇదే తరహా అక్రమాలు భారీగా జరిగాయని, అప్పట్లోనే లక్షల రూపాయలు సంపాదించుకున్నారని గ్రామస్థులు



ఆరోపిస్తున్నారు. ఇప్పుడు అదే పద్ధతి మళ్లీ కొనసాగుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదులు చేసిన ఫలితం శూన్యం..

మట్టి మాఫియా అక్రమాలపై బాధితులు పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం. అత్యవసర సేవల కోసం 100కు కాల్ చేసినా ఫలితం లేకపోవడమే కాకుండా, ఫిర్యాదు చేసిన వారినే బెదిరింపులకు గురిచేస్తున్నారని గ్రామస్థులు మీడియాకు తెలిపారు. దీంతో ప్రజల్లో భయం నెలకొంది.

### ప్రభుత్వ ఖజానాకు గండి..

ప్రభుత్వానికి చెందిన కాలువ మట్టిని ఈ విధంగా దోచుకోవడం వల్ల ఖజానాకు భారీ నష్టం వాటిల్లుతోందని, పర్యావరణం దెబ్బతింటుందని, భూ వనరులు దుర్వినియోగం అవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అధికారుల మౌనం, రాజకీయ ప్రోత్సాహం కలిసి ఈ అక్రమాలను బలంగా మారుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. “అధికారం ఉంటే చట్టం మాకు చుట్టమే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని తరలిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తుంటే స్థానిక రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకుని ఈ దందాను ఆపాలి” అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు స్పందించి, అక్రమ మట్టి రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటారా.? లేక ఇదే విధంగా కొనసాగనిస్తారా.? అన్నది స్థానికుల ప్రశ్నగా మారింది.

# గురుకులంలో గందరగోళం

## బాలికలకు ఆకలి బాధలు.?

**- టిఫిన్, భోజనాలపై తీవ్ర ఆరోపణలు**


**- వార్డెన్, డిప్యూటీ వార్డెన్ల వ్యవహారంపై తల్లిదండ్రుల ఆగ్రహం**




**కీసర (ప్రశ్న న్యూస్)** కీసరలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో తీవ్ర నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. విద్యార్థినీలకు టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు సమయానికి అందించడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల వార్డెన్, డిప్యూటీ వార్డెన్‌పై భారీగా అవినీతి, అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అనేకసార్లు ఉన్నతాధికారులు మందలించినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సిబ్బందితో కలిసి పిల్లలకు తక్కువ పరిమాణంలో ఆహారం అందించి, మిగిలిన సరుకులను తమ ఇళ్లకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రుచి లేని ఆహారాన్ని అందిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.అధికారులు, కలెక్టర్ సందర్శనలు కేవలం ఒకసారి వచ్చి వెళ్లే పరిమితంగానే ఉండడంతో సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని, పిల్లలు భయంతో నోరు విప్పలేకపోతున్నారని చెబుతున్నారు.ఇలాంటి దారుణ పరిస్థితుల్లో బాలికలు గురుకులంలో చదువుకోవాల్సి రావడం బాధాకరమని, వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రులకు చంద్రబాబు సీరియస్ వార్నింగ్

**- ఇంకోసారి రిపీట్ కాకూడదంటూ హెచ్చరిక**



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలతో ముగిసింది. సుమారు మూడు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు, కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు చేశారు. అయితే, అజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన ముఖ్యమంత్రి, ప్రభుత్వ సమాచారం లీక్ అవుతున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండా, ఇతర రహస్య వివరాలు సమావేశానికి ముందే బయటకు రావడంపై మంత్రులను నిలదీశారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగానే ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేయాల్సి వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే సంబంధిత మంత్రులనే బాధ్యులను చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కూడా ముఖ్యమంత్రి మంత్రులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ‘జలధార’ పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి బలంగా వెళ్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. భూములకు సంబంధించిన పాస్‌బుక్స్ పంపిణీ వ్యవహారంపై రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రులు, అధికారులు నెలకు కనీసం నాలుగు సార్లు జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ‘సూర్య ఘర్’ పథకం లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రులకు స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న మహిళా బిల్లు అంశంపై కూడా కేబినెట్‌లో ప్రాథమిక చర్చ జరిగింది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. రాబోయే మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. పరిపాలనలో పారదర్శకత పెంచాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పథకాల అమలులో వేగం పెంచాలని ముఖ్యమంత్రి మంత్రులకు నిర్దేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న కార్యక్రమాల వివరాలు గోప్యంగా ఉంచాలని, క్రమశిక్షణారాహిత్యాన్ని సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు.

# బోయిన్ పల్లి మార్కెట్‌లో

# “గన్నీ బ్యగులు రన్నింగ్ తప్పదా”.?


- “ఏక్ తీర్ దొ తుక్కుడ”కాలం చేల్లిన గోనె సంచులతో శ్వాసకోశ వ్యాధులు.గ్రేన్ మార్చేంట్ లో కూరగాయల వ్యాపారం.
- గోనె సంచులతో తస్మాత్ జాగ్రత్త.అసలే మండే ఎండ కాలం అలసత్వం వహిస్తే ఆయుష్ ఆవిరే,మంటలతో చూట్టు ముట్టే అవకాశం.
- మార్కెట్ లో గతంలో పదుల సార్లు షాక్ సర్క్యూట్ తో ఫైర్ సంఘటనలు.విలువైన ఆస్తి బుగ్గి పాలు.
- పచ్చి కూరగాయల కేంద్రంలో గోనె సంచులు వ్యాపారమా:సెక్రటరీ.
- బోయిన్ పల్లి మార్కెట్ లో గన్నీ బ్యగుల వ్యాపారం నిషేధం,ఇరవై నాలుగు గంటల్లో తొలగించాలి లేకపోతే చర్యలు తప్పవు: సెక్రటరీ.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో వ్యవసాయ మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు కూరగాయల వ్యాపారం కోసం లైసెన్స్ లు జారీ చేశారు.అంతేగానీ మరీ ఇతరేత్ర కార్యక్రమాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ ఈ.వేంకటేశం. అసలే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి.

దీనికి తోడు మార్కెట్ నిషేధించిన వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముసపేట్ లైన్లో నిన్న శుక్రవారం అధికారులు తనిఖీ లు నిర్వహిస్తున్న సందర్భంలో గ్రేన్ మార్చేంట్స్ షాపుల్లో గన్నీ బ్యగుల వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతోంది, అదిగాక కొందరు కూరగాయల దందా కోసం కిరాయి ఇవ్వడం చట్టరీత్యా నేరం.

మరో విషయం ఏమిటంటే చూట్టు పక్కల ఉన్న షాపు యజమానులు గోనె సంచులు వల్ల శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్నరని,అయితే సదరు కమీషన్ ఏజెంట్ కు వీలైనంత త్వరగా గన్నీ బ్యగులు తీసీ వేయాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన మార్కెట్ అధికారులు.మరో



విషయం ఏమిటంటే తిరుమల గిరి ఫైర్ అధికారులు సైతం గోనె సంచుల వల్ల అగ్ని ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వీటిని ఒకవేళ అధికారికంగా వ్యాపారం చేస్తే ఫైర్ ఎన్ఓసీ తప్పని సరి,అలాగే కొన్ని నియమ నిబంధనలు ప్రకారం వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని సూచించారు ఫైర్ అధికారులు. భారీగా ఉన్న గోనె సంచులు అదే క్రమంలో డ్రమ్ముల్లో నీళ్ల,ఇసుక, ప్రాథమిక ఫైర్ ఎక్వ్యూమేంట్ షాపులో ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండాలన్నారు ఫైర్ అధికారులు తెలిపారు. అలాగే బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ ఈ.వేంకటేశం మాట్లాడుతూ బోయిన్ పల్లి మార్కెట్ లో మార్కెట్ అధికారులు గన్నీ బ్యగులు వ్యాపారం కోసం ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, ఒకవేళ అనివార్య కారణాల వల్ల ఏమైనా సమస్య తలెత్తుతే పూర్తి బాధ్యత సదరు కమీషన్ ఏజెంట్ దే.మార్కెట్ అధికారులు ముందస్తు హెచ్చరించినప్పటికీ గ్రేన్ మార్చేంట్ జాగ్రత్త వహించక పోతే గ్రౌండ్లో ఆస్తి నష్టం పెద్దగా వాటిల్లుతే లైసెన్స్ రద్దు చేసే అధికారం కమిటీ, అధికారులకు ఉంటుందని సెక్రటరీ పేర్కొన్నారు.అందుకనే యార్డ్ ఇంచార్జ్ ముందస్తుగా గుర్తించి రెండు రోజుల్లో గోనె సంచులు తీసేయాలి అని తెలిపారు.

### ఎటువంటి ప్రమాణాలు పాటించని షాపు యజమాని:

బోయిన్ పల్లి మార్కెట్ లో వేయ్యిల కొద్ది గన్నీ బ్యగులు ఉన్నాయి. వీటిని సేకరించి ఉతికి షాపు బయట ఎండపెడుతూ సమయంలో చిన్న చిన్న నువులు పొగు లాంటి గాల్లో ఎగురుతూ చూట్టు పక్కల ఉన్న వారికి ఉచ్ఛ్వాస, నిఛ్వాస చేసే క్రమంలో ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వల్ల శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్నరని మార్కెట్ లో పలువురు వివరించారు. వైద్యులు మరీముఖ్యంగా ఇలాంటి దుకణాల వద్ద ఉన్నప్పుడు ఫేస్కీ మాస్క్ తప్పనిసరి అని స్పష్టం చేస్తున్నారు.లేని పక్షంలో వివిధ రకాల రుగ్మతలతో ఇబ్బందులకు గురౌవ్వక తప్పదన్నారు.అలాగే ఇలాంటి ప్రదేశాల్లో సంబంధించిన అధికారులు సైతం పరివేక్షన ఉండాలన్నారు. లేని పక్షంలో ప్రజల ప్రాణాలపై రుగ్మత్తులు దాడి చేస్తాయి.

# తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదు

**- బీఆర్ఎస్ ఆరోపణలపై ధ్వజమెత్తిన పొంగులేటి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. రాజకీయ విమర్శల విషయంలో మంత్రి పొంగులేటి మరింత ఘాటుగా స్పందిస్తూ, తమకు అంటిన బురదను అధికార పార్టీ నేతలకు అంటించాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా, కారుకూతలు కూసినా ఈ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని, ప్రతిపక్షాల తాటాకు చప్పుళ్లకు తాము బెదిరే ప్రసక్తే లేదని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో నూతనంగా నిర్మించిన గోదాము ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం సేకరించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రూ. 12,000 అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించేందుకు దానిని బంగాళాఖాతంలో కలిపి, పారదర్శకమైన ‘భూ భారతి’ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఎనభై వేల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తున్నామని, పండించిన సన్న బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించకుండా రేషన్ ద్వారా రాష్ట్రంలోని పేదలకు అందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సీపీ సునీల్ దత్ మరియు పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588